


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 27-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 43 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## వైద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### నా గుండె ఎక్కడుందో.. అక్కడికి వెళ్తేనే సంతృప్తి

### స్వర్ణభారత్ ట్రస్ట్ సందర్శన .. ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



హైదరాబాద్: శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లో స్వర్ణభారత్ ట్రస్ట్‌ను ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గురువారం సందర్శించారు. హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వస్తానో రానో అనుకున్నాని అన్నారు. హార్ట్ సర్జరీ వల్ల రెస్ట్ తీసుకున్నా మనశ్శాంతి కలగలేదని, తన గుండె ఎక్కడుందో.. అక్కడికి వెళ్తేనే

తరువాయి 2లో

## వాణిజ్యప్రకటనలకు మార్గదర్శకాలు

- తప్పుదోవ పట్టిస్తే ఖబడ్దార్
- వినియోగదారుల పరిరక్షణే ప్రధాన ధ్యేయం
- భారత ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ : తప్పుదోవ పట్టించే వాణిజ్య ప్రకటనల నుంచి ప్రజలను కాపాడేందుకు కఠినమైన మార్గదర్శకాలను జారీ చేయబోతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. నవ భారతాన్ని నిర్మించాలన్న దృఢ నిశ్చయానికి అనుగుణంగా వినియోగదారుల పరిరక్షణకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని వివరించారు. రాబోయే రోజుల్లో దీనిని వినియోగదారుల సౌభాగ్యంగా మార్చుతామన్నారు. తూర్పు, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాల




అంతర్జాతీయ వినియోగదారుల పరిరక్షణ సదస్సులో మోదీ మాట్లాడారు. ఈ సమావేశంలో 24 దేశాలు

తరువాయి 2లో

## ఏజెసిగా డా. ఎ. శిరి



విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లా అదనపు సంయుక్త కలెక్టర్‌గా డాక్టర్ ఎ. శిరి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ విశాఖపట్నం సెట్విస్ సిఇఓగా పని చేసిన వీరిని విశాఖ జిల్లా అదనపు సంయుక్త కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఈ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంబిబిఎస్సీ చేసిన వీరు వైద్య వృత్తిలో చేరకుండా ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నారు.

తరువాయి 2లో

## స్వశక్తితో రూపొందుతున్న నౌకల సేవలు భేష్



### రక్షణ మంత్రి సీతారామన్


### పాల్గొన్న నావికాదళాధికారులు

విశాఖపట్నం: న్యూఢిల్లీలో ఈ నెల 14వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరుగుతున్న నేవల్ కమాండర్ల సమావేశానికి రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ హాజరయ్యారు. సంవత్సరంలో రెండు దశలుగా జరిగే ఈ సమావేశాలు రెండవ విడత సమావేశాలు ఇప్పుడు జరుగుతున్నాయి. ఈ

తరువాయి 2లో

## ఇంటింటికీ నమోదు కార్యక్రమంలో రాజకీయ పక్షాల ప్రతినిధులు పాల్గొనాలి

- ప్రతీపోలింగ్ బూత్‌నకూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలి
- రాజకీయపక్షాల సమావేశంలో డీఆర్‌ఓ చంద్రశేఖర్ రెడ్డి



విశాఖపట్నం: ఓటర్ల జాబితా ఇంటెన్సివ్ ముసాయిదా ఓటర్ల జాబితాస్త్ర డిసెంబర్ 6వ తేదీన ప్రచురించనున్నామని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం కలక్టరేట్‌లో రాజకీయ పక్షాల ప్రతినిదులతో డిఆర్‌ఓ ఓటర్ల నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా ప్రతీ పోలింగ్ కేంద్రం యొక్క సరిహద్దులను గుర్తించి, రెండు పోలింగ్ కేంద్రాల మధ్య ఎటువంటి ఓవర్ లాపింగ్ లేకుండా చూడడం జరుగుతుందన్నారు. బిఎల్‌ఓ డాటా ఎంట్రీ ఆపరేటర్ టాబ్లెట్‌తో సహా ఇంటింటికీ తిరుగుతూ జాబితాలోని మార్పులు, చేర్పులు, లోపాలను

తరువాయి 2లో

## రేవంత్‌కు కాంగ్రెస్ నేతల వెల్‌కం..!

- చిరుమందహాసంతో రేవంత్ ఆలింగనం
- టీడీపీలో ఉంటూనే కాంగ్రెస్‌తో మంతనాలు

హైదరాబాద్: నేడు శాసనసభ ప్రాంగణంలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. టీడీఎల్పీ సమావేశానికి హాజరయ్యేందుకు రేవంత్ రెడ్డి శాసనసభకు వచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ నేతలు షబ్బీర్ అలీ, పొంగులేటి, సంపత్ కుమార్‌లు ఎదురుపడ్డారు. వారు ఆయన్ను వెల్‌కం.. వెల్‌కం అంటూ ఆహ్వానించారు. రేవంత్‌ను ఆలింగనం చేసుకుని స్వాగతించారు. అనంతరం రేవంత్ వారికి కరచాలనం చేసి టీడీఎల్పీకి వెళ్లిపోయారు.

గత కొన్ని రోజులుగా తెతెదేపాలో రేవంత్‌రెడ్డి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

తరువాయి 2లో





## జీఎస్‌టీపై రాహుల్ విమర్శనాస్త్రాలు

### ప్రస్తుత ఆర్థికవ్యవస్థ రోగి

### ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ డాక్టర్

దిల్లీ: పెద్దనోట్ల రద్దు.. వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ)పై కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. కేంద్ర

తరువాయి 2లో

## సెట్విస్ సిఇఓగా ఎ. బాబ్జి బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం: సెట్విస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా రాష్ట్ర సమాచార కేంద్ర సహాయ సంచాలకులు ఎ. బాబ్జి గురువారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ సిఇఓగా పని చేసిన ఎ. శిరి విశాఖ జిల్లా అదనపు సంయుక్త కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో ఎ. బాబ్జికి ఈ

తరువాయి 2లో

### రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా

## జీవిత బీమా సేవలు

### ఎపిజిఎల్‌ఐ సంయుక్త సంచాలకులు మణిశేఖర్

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంంమమే ధ్యేయంగా జీవిత బీమా సేవలను అందిస్తున్నదని ఎపిజిఎల్‌ఐ సంయుక్త సంచాలకులు జి. మణిశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 35, తేది 5.3.2016 ప్రకారం 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయస్సుగల ప్రభుత్వ ఉద్యోగులు జీవిత బీమా శాఖ జారీచేయు ఎండోమెంట్ పాలసీలను పొందుటకు అర్హులని అన్నారు. పైన పేర్కొన్న ఉత్తర్వులోని నియమ నిబంధనలకు లోబడి ఉద్యోగి నెలసరి ప్రీమియంను జీతాల నుండి తగ్గింపు చేసి అట్టి తగ్గింపు చేసిన ప్రీమియం వివరాలో కూడిన ప్రతిపాదనలను సంతకం చేసి సంబంధిత శాఖ డ్రాయింగ్ అధికారితో ధృవీకరింపజేసి జిల్లా బీమా కార్యాలయాలకు బాండ్ జారీ చేయు నిమిత్తం

తరువాయి 2లో

## ప్రాజెక్టులు సరే.. నిర్వాసితుల సంగతేంటి?



విజయవాడ: ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలన్న తపనే తప్ప నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విజయవాడలో విమర్శించారు. బుధవారం కేంద్ర ప్రభుత్వంతో భేటీ అయిన జల వనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పోలవరం నిర్వాసితుల ప్రస్తావన

తరువాయి 2లో




## టేకిట్ ఈజీ



తెల్లవారు జామునే లేచి మార్నింగ్ వాక్ మళ్లీ మొదలెట్టండి!! వచ్చే నెలనుంచి పాదయాత్ర కాదు.. కాదు.. ప్రజాసంకల్ప యాత్ర ఉందట కదా!!

## పాదయాత్ర కాదు.. ప్రజా సంకల్ప యాత్ర

### నవంబర్ 6నుంచి .. ఆరు నెలలు .. 13 జిల్లాలు

### 125 నియోజకవర్గాలు .. 3 వేల కిలోమీటర్లు

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేపట్టనున్న విషయం తెలిసిందే. ఈ పాదయాత్ర నవంబరు 6 నుంచి ప్రారంభం కానుంది. కడప జిల్లా ఇడుపులపాయ నుంచి ప్రారంభమయ్యే ఈ పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు కొనసాగనుంది. ఈ పాదయాత్రను 'అన్నొస్తున్నాడు' అనే పేరుతో చేపట్టాలని గతంలో అనుకున్నారు. అయితే, గురువారం జరిగిన వైసీపీ శాసనసభాపక్ష సమావేశంలో పాదయాత్ర పేరును 'ప్రజా సంకల్పం'గా మార్చారు. ప్రజల్లో ఉన్న బలమైన సంకల్పాన్ని

తరువాయి 2లో



# ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా ...

## కల్వర్టును విరగోట్టి ... అందుల్లోంచి రోడ్డు వేసి మరి ప్రభుత్వ భూమి కబ్జా ?

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నా టి.డి.పి నేతలపై చర్యలకు వెనుకాడుతున్న

## పెందుర్తి రెవెన్యూ అధికారులు ...



చినముషిడివాడ కిషోర్ లేఆవుట్‌లో గెడ్డపై ఉన్నా వంతేన రక్షన గోడను విరగోట్టి మరి ప్రభుత్వ భూములో నిర్మాణాలు చేపడుతున్నా దృశ్యం ఫోటోలో చుడోచ్చు.

పెందుర్తి : వెలుతురు ఉండగానే ఇళ్లు చక్కా బేట్టలన్నా సామేతను తెలుగుదేశం పార్టీ నాయకులు తు.చ తప్పకుండా పాటిస్తున్నారు. ప్రభుత్వ భూములు కాజేస్తూ అందులో పక్కా నిర్మాణాలు చేసి వాటిని విక్రయించే ఘనులు ఈ మధ్య కాలంలో పెందుర్తి మండలంలో హాల్ చల్ చేస్తున్నారు. దీనికి స్దానిక టి.డి.పి నేతలు సహాయ సహాకారం అందించడం ... వీరికి రెవెన్యూ యంత్రంగా కూడా చేతులు కలుపడంతో ప్రభుత్వ భూములకు రెక్కలు వస్తున్నాయి. చినముషిడివాడ కిషోరో లేఆవుట్‌లో ఏకంగా ప్రజలు గెడ్డపై నడిచే వంతేన గోడలు విరగొట్టి ... ఆ వంతన పై నుంచి ఓ రోడ్డు మార్గన్ని ఏర్పాటు చేసి ... దానికి ఆనుకోని వున్న ప్రభుత్వ స్దలంలో కోలమ్స్‌లు వేసి... అందులో పక్కా ఇళ్లు నిర్మాణాం చేసేస్తున్నాడు ... ఆ ఆక్రమణ దారుడు. ఇదంతా ఏ మారుమూల ప్రాంతంలోనే జరగలేదు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ ఆక్రమణ పర్వం కోనసాగు తుంది. అక్కడ ఉన్నా జనాలకు తెలుసు... ఈ ఆక్రమణ అధికార పార్టీకి చెందిన శాసన సభ్యుడు అనుచరులేనని, కానీ మనకేందులే అని కుంటూ సదరు జనాలు కూడా ముఖం చాటేస్తున్నారు. ఇంత బహిరంగాంగానే ప్రభుత్వ భూమిని కల్వర్టు వీరగోట్టి మరి కబ్జాలకు పాల్పడుతుంటుంటే ఈ విషయం మా దృష్టికి రాలేదంటూ నాలిక కోరుకుంటున్నారు పెందుర్తి రెవెన్యూ యంత్రంగం. సదరు ఆక్రమణ దారులు ఈ ప్రభుత్వ స్దలంలో పక్కా నిర్మాణాలు చేపట్టి లక్షల విక్రయించడానికి పక్కా స్కేచ్ వేసాడు. ఈ విషయాన్ని స్దానిక తహాశీల్దారు సుధకరనాయుడు దృష్టికి తీసుకు వేళ్లగా ... ఆయున తన సిబ్బంది హుటా హుటినా సదరు స్దలం వద్దకు విచారణకు పంపించారు. రెవెన్యూ సిబ్బంది ఈ భూమి ప్రభుత్వనిదే నంటూ చల్లగా కబురందించారు. దీనిపై తహాశీల్దారు స్పందిస్తూ ... ఆక్రమణ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నాట్టు తేలియజేసారు. దీపావళి పర్వదీనం కావడం... అధికారులు ఏవ్వరు రెండు మూడు రోజులు పాటు సెలవులపై వెలుతున్నట్టు కబ్జా దారులకు తేలియడంతో ఈ ఆక్రమణల పర్వం జోరందుకుంది. దీపావళి వెలుగులు ప్రజలకు ఏంతా వెలుతురు ఇస్తాయో తేలియాదు గాని... ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వాళ్లకు మాత్రం జేబులు నిండా కాసులే... కంటి నిండా కాసులు వెలుతురే.

# నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

లక్కవరపుకోట: డి.ఆర్.డి.ఎ., సెడాప్ సంయుక్తంగా ఐ.టి.ఐ. ఉత్తీర్ణులైన నిరుద్యోగు లకు ఉద్యోగాలు కోసం గురువారం ఇక్కడ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. నెల్లూరు జిల్లాలోని టి.వి.ఎస్., తెర్మాక్స్ కంపెనీలో మెషిన్ ఆపరేటరు, వెల్డింగు టెక్నిషి యనుగా పని చేయుటకు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఐ.టి.ఐ. ఫిట్టర్, వెల్డర్ చదివిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులుగా ప్రకటించారు. వయస్సు 19 నుంచి 26 సంవత్సరములుగా నిర్ణయించారు. డి.ఆర్.డి.ఎ. జాబ్స్ డిస్ట్రిక్టు మేనేజర్ శ్రీనివాస్, ఎస్.కోట ఏరియా కోఆర్డినేటరు కె.శ్రీగౌరి, ఎల్.కోట వెలుగు ఎపిఎం ఆర్.శ్రీనివాస్, డైరెక్టరు ప్లేస్‌మెంట్సు కిశోర్, తెర్మాక్స్ కంపెనీ హెచ్ఆర్ సుధాకర్ ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

60 మంది వరకు నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

## దొంగతనం కేసుపై 8 నెలలు జైలు

రావులపాలెం : దొంగతనం కేసులో ముద్దాయికి కొత్తపేట కోర్టు 8 నెలల జైలు 2 వందలు గురువారం ఫైన్ విధించినట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత నెలలో మండల పరిధి పొడగట్లపల్లికి చెందిన రుద్ర నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని, దర్యాప్తులో భాగంగా కొత్తపేట మండలం, పలివెల గ్రామానికి చెందిన కాశి కుమార్‌ను ముద్దాయిగా గుర్తించి గురువారం కోర్టుకు హాజరు పర్చగా శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.

## జ్యోతిబసు దేహదాన ప్రోత్సాహక సంస్థ ద్వారా ఎ.ఎం.సి. కి రామస్వామి దేహ దానం

విశాఖపట్నం : విశాఖ కేంద్రంగా పని చేస్తున్న కామ్రేడ్.జ్యోతిబసు దేహదాన ప్రోత్సాహక సంస్థ ద్వారా గురువారం నెక్కా రామస్వామి (73 సం॥) దేహాన్ని ఆంధ్రా మెడికల్ కాలేజీకి విద్యార్థుల పరిశోధనల నిమిత్తం దానం చేయడమైనది. రామస్వామి 25వ తేదీ రాత్రి మరణించారు. ఆయన కుటుంబ సభ్యులు రామస్వామి దేహాన్ని ఎఎంసికి దానం చేయడానికి నిర్ణయించి జ్యోతిబసు దేహదాన ట్రస్టును సంప్రదించి ఎఎంసికి దానం చేయడమైనది. ఇంతటి మంచి కార్యానికి అంగీకరించిన కుటుంబసభ్యులకు, ట్రస్టు సభ్యులకు ఎఎంసి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాత్రికేయులను ఆదుకోవడంలో అందరూ భాగస్వాములవ్వాలి

## ఎపిడబ్ల్యుజిఎఫ్ రాష్ట్రకార్యదర్శి నవీన్‌రాజ్



సతీష్ భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎపిడబ్ల్యుజిఎఫ్ బృందం

పెద్దాపురం : ప్రస్తుత కాలంలో జరుగుతున్న పాత్రికేయులపై దాడులు హక్కుల పరిరక్షణను పాత్రికేయులను ఆదుకోవడంలో ఎపిడబ్ల్యుజిఎఫ్ కర్తవ్య నిర్వహణలో ముందుంటుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నవీన్‌రాజు అన్నారు. గురువారం పెద్దాపురం పట్టణంలో డివిజన్ స్థాయి అధ్యక్షుడు ఎండి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పెద్దాపురం పట్టణంలో గత కొంత కాలంగా అనారోగ్యం పాలై పలువురు పాత్రికేయులను ఎపిడబ్ల్యుజిఎఫ్ బృందం పరామర్శించారు. దీనిలో భాగంగా పెద్దాపురం సీనియర్ జర్నలిస్ట్ బందిలి సతీష్‌బాబు అనారోగ్యం పాలై చికిత్స పొందుతున్నాడని ఆ కుటుంబానికి ఎపిడబ్ల్యుజిఎఫ్ బృంధం రూ.8వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం నవీన్‌రాజ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించి సేవాదృక్పదం అలవర్చుకోవాలన్నారు. జిల్లా వాణి రిపోర్టర్ అశోక్‌ను, వార్తా రిపోర్టర్ జెజివిఎస్ సారధిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజిఎఫ్ రాష్ట్రమహిళాకార్యదర్శి ఎస్‌కె మున్నీ, జిల్లా అధ్యక్షులు సాంబశివరావు, నియోజకవర్గ యూనియన్ అధ్యక్షుడు అలమండ రంగనాధస్వామి (రమేష్), నియోజకవర్గ కార్యదర్శి కరెడ్ల రాజా, గౌరవ అధ్యక్షులు మొల్లి సూర్యనారాయణ, సభ్యులు జి.రవిబాబు, ఎస్.సుబ్బారావు, పి.శ్రీధర్, టిజె ఆనంద్, పి.లక్ష్మణరావు, విజయ్, టి.సిద్ధు, ఎస్.ప్రభుదాస్, సిహెచ్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## -హోంమంత్రి చినరాజప్ప



అంగన్‌వాడీ భవనం ప్రారంభిస్తున్న మంత్రి చినరాజప్ప

పెద్దాపురం : అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా కృషి చేస్తుందని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం పెద్దాపురం మండలం, చినబ్రహ్మదేవం గ్రామంలో కోటి 11లక్షల అభివృద్ధిపనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యాలయంవద్ద ఎఎంసి వైస్‌చైర్మన్ ఆచంట రాజబాబు(రాజబ్బాయి) ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలకు వృద్ధాప్య, వికాలంగుల, వితంతువులకు ప్రతినెల పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి చంద్రన్నభీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.5లక్షలు, సహజంగా చనిపోతే రూ.2లక్షలు అందజేస్తున్నామన్నారు. ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ళును నిర్మిస్తున్నామన్నారు. ఎస్‌సి ఎస్‌టి వారికి వివాహానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి ఋణాలు అందజేస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా మన్నారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని అందులోనే భాగంగా ఈరోజు రూ.80లక్షలతో 16 సిసి రోడ్లు, డ్రైన్లు రూ.15లక్షలతో పంచాయితీ కార్యాలయానికి శంఖుస్థాపనచేసామన్నారు. రూ.14లక్షలతో 2 అంగన్‌వాడీ భవనాలు, 2 లక్షలతో సిసిరోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రతీవారు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని దానికి ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తున్నామన్నారు. గ్రామాలనీ పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడాల రమేష్, జెడ్‌పిటిసి శివనాగరాజు, ఎఎంసి చైర్మన్ ముత్యాల రాజబ్బాయి, సర్పంచ్ గుత్తుల ధనబాబు, గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని, ఆప్మా చైర్మన్ కె.రాంబాబు, దివిలి సర్పంచ్ కోటి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సిడిపిఒ సిహెచ్‌లక్ష్మి, సూపర్‌వైజర్ నిర్మల అంగన్‌వాడీ కార్యకర్త ఎ.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పాదయాత్ర కాదు.. ప్రజా సంకల్ప యాత్ర

ఈ పేరు సూచిస్తుందని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. పాదయాత్ర సందర్భంగా జిల్లాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా చర్చించారు. హైదరాబాద్‌లో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆరు నెలల పాటు 13 జిల్లాల్లో 125 నియోజకవర్గాల్లో 3వేల కిలోమీటర్ల మేర వైఎస్ జగన్ పాదయాత్ర చేయనున్నారు. పాదయాత్ర నేపథ్యంలో పార్టీ ప్రణాళిక, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. పాదయాత్ర జరుగుతున్న ప్రాంతాలు, జరగని ప్రాంతాల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలని అనే అంశాలపై పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. మిగిలిన 58 నియోజకవర్గాల్లో పాదయాత్ర అనంతరం బస్సు యాత్ర నిర్వహించనున్నారు.

## వాణిజ్య ప్రకటనలకు మార్గదర్శకాలు

పాల్గొన్నాయి. వినియోగదారుల పరిరక్షణ కోసం కొత్త చట్టాన్ని రూపొందించేందుకు కృషి చేస్తున్నామని మోదీ చెప్పారు. వాణిజ్య ప్రకటనలపై కఠినమైన మార్గదర్శకాలను ఈ చట్టంలో పెట్టబోతున్నట్లు తెలిపారు. తప్పుదోవ పట్టించే అడ్వర్టయిజ్‌మెంట్లపై కఠిన నిబంధనలను ప్రతిపాదించినట్లు తెలిపారు. సత్వర ఉపశమన చర్యలకోసం సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (కేంద్ర వినియోగదారుల పరిరక్షణ సంస్థ)ను ఏర్పాటు చేస్తామని, దీనికి కార్యనిర్వాహక అధికారాలు కల్పిస్తామని చెప్పారు. ఐక్యరాజ్య సమితి మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ చట్టం రాబోతోందని వివరించారు.

## వైద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

సంతృప్తిగా ఉంటుందని అందుకే స్వర్ణ భారతి ట్రస్ట్‌కి వచ్చానని వెంకయ్య చెప్పారు.

వైద్య రంగంలో భారత దేశం చాలా వెనకబడి ఉందని 50 శాతానికి పైగా ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారని వెంకయ్య అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు మరుగున పడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, హరీశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ క్యాంపస్ స్థాయిలో ట్రైనింగ్ సెంటర్‌ను నిర్మించారని, వెంకయ్య నాయుడు ముద్ర అడుగడుగునా కనిపిస్తోందని అన్నారు. ప్రస్తుతం వృత్తి నైపుణ్య కోర్సులకు డిమాండ్ ఉందని, స్వర్ణభారతి ట్రస్ట్ ద్వారా ఉచితంగా శిక్షణ పొందిన విద్యార్థులు... మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని హరీశ్‌రావు అభిప్రాయపడ్డారు.

## రేవంత్‌కు కాంగ్రెస్ నేతల వెల్‌కం..!

రేవంత్ ఇటీవల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీని కలిసినట్లు వార్తలు రావడంతో ఈ వివాదం మొదలైంది. దీనిపై స్పందించిన తెదేపా.. రేవంత్‌రెడ్డిని పార్టీ పదవుల నుంచి తొలగించింది. ఈ మేరకు పార్టీ నుంచి అందిన నివేదికను జాతీయాధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆమోదించినట్లు తెదేపా తెలంగాణ అధ్యక్షుడు ఎల్. రమణ తెలిపారు. దీంతో గురువారం రేవంత్‌రెడ్డి తెదేపా ఎమ్మెల్యేగానే సమావేశానికి వచ్చారు.

## జీఎస్‌టీపై రాహుల్ విమర్శనాస్త్రాలు

ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీని డాక్టర్‌గా.. ఆర్థిక వ్యవస్థను రోగిగా రాహుల్ అభివర్ణించారు. డా.జైట్లీ.. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థను ఐసీయూలో చేర్పించారు. కానీ, మీ మందులు ఏ మాత్రం వాటిపై సమర్థంగా ప్రభావం చూపలేకపోతున్నాయి అంటూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. ఇటీవల జరిగిన ఓ బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ జీఎస్‌టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్‌గా విమర్శించారు. ఇవి రెండింటినీ తీసుకురావడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర పరిస్థితుల్లోకి వెళ్లిందని కాంగ్రెస్ పార్టీ పలుమార్లు ఆరోపించింది.

ఈ నేపథ్యంలోనే నవంబర్ 8న బ్లాక్ డేను నిర్వహిస్తున్నట్లు ప్రతిపక్షాలు ప్రకటించాయి. గతేడాది నవంబర్ 8న రూ.500, రూ.1000నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన దానికి నిరసనగా ప్రతిపక్షాలు ఈ బ్లాక్‌డేను జరుపుతున్నారు.

## ప్రాజెక్టులు సరే.. నిర్వాసితుల సంగతేంటి?

తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. నిర్వాసితుల 30 గంటల నిరసన తర్వాత కూడా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే 28న వామపక్ష పార్లమెంటరీ నాయకులు నిర్వాసిత ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకుంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెద్దనోట్లను రద్దు చేయడం ద్వారా ఆర్థికవ్యవస్థను సంక్షోభంలోకి నెట్టివేసిందని విమర్శించారు. నల్లధనాన్ని తెల్లగా మార్చుకునేందుకు తప్ప ఆ నిర్ణయం ఎందుకూ ఉపయోగపడలేదన్నారు. విజయవాడలో కంచె ఐలయ్య సభకు పోలీసులు అనుమతి నిరాకరించడం అప్రజాస్వామికమని రామకృష్ణ అన్నారు.

## ఇంటింటికీ నమోదు కార్యక్రమంలో రాజకీయ పక్షాల ప్రతినిధులు పాల్గొనాలి

గుర్తిస్తూ అక్కడికక్కడే ఆన్‌లైన్‌లో ఫీడ్ చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో రాజకీయ పక్షాల ప్రతినిదులు కూడా పాల్గొంటే జాబితా పక్కాగా తయారవుతుందని అన్నారు. ప్రతీపోలింగ్ బూత్‌నకు రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు.

యలమంచిలి, నర్సీపట్నం మునిసిపాలిటీలకు సంబంధించి ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాల ద్వారా ఇంటింటికీ వెరిఫికేషన్ కార్యక్రమం నవంబరు 1 నుండి 20వ తేదీ వరకు జరుగతుందని, జాబితా వెరిఫికేషన్, ప్రింటింగ్ నవంబర్ 25వ తేదీన, ముసాయిదా ప్రకటన డిశెంబర్ 6వ తేదీన జరుగుతుందన్నారు. అభ్యంతరాలను, క్లెయిమ్‌లను డిశెంబర్ 6 నుండి 21వ తేదీ వరకు చేపట్టడం జరుగుతుందని, డిసెంబర్ 10 17 తేదీలలో ప్రత్యేక నమోదు కార్యక్రమం బూత్ స్థాయిలో జరుగుతుందని తెలిపారు. క్లెయిమ్‌ల పరిష్కారం 31 డిసెంబర్ లోగా జరుగుతుందని, జనవరి 20, 2018న తుది జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జిల్లా అంతటా ప్రతీ పోలింగ్ స్టేషన్ నందు జరుగుతుందని, డిసెంబర్ 6న ముసాయిదా జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. మునిసిపాలిటీలలో జరిగినట్లే ఈ కార్యక్రమం జిల్లా అంతటా జరుగుతుందని, జనవరి 20, 2018న తుది ప్రచురణ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ విజయకుమార్, యలమంచిలి, నర్సీపట్నం మునిసిపల్ కమిషనర్లు వి. సత్యనారాయణ, జె. సురేంద్ర, కాంగ్రెస్, టిడిపి, బిజెపి, సిపిఎం, బిఎస్‌పి పార్టీల ప్రతినిధులు హాజరైనారు.

## సెట్విస్ సిఇఓగా ఎ. బాబ్జి బాధ్యతల స్వీకరణ

అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం ఎ. శిరి జిల్లా అదనపు సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎ. బాబ్జికి సెట్విస్ కార్యాలయ మేనేజర్ వై. శ్రీనివాస్, అక్కౌంటెంట్ కెవిఎస్ఎన్ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ వివిఎస్ ప్రకాశరావు, జూనియర్ అసిస్టెంట్ వి. రాజారావు, ఆఫీస్ సబార్డినేట్ షేక్ ఆలీ తదితరులు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా జీవిత బీమా సేవలు

పంపాలన్నారు. ఉద్యోగి తన ఇష్ట ప్రకారం వారి మూల వేతనంలో 20 శాతం వరకు ప్రీమియం చెల్లించుకోవచ్చునన్నారు. పాలసీదారుల సౌకర్యం కోసం సంబంధిత వెబ్‌సైట్‌నందు ప్రతిపాదన పత్రం, దరఖాస్తు, నామినేషన్ ఫారం, తదితర పాలసీబాండ్లతో సహా డౌన్‌లోడ్ చేసుకోచ్చునని సంయక్త సంచాలకులు తెలిపారు.

## ఏజెసిగా డా. ఎ. శిరి

ఆ లక్ష్యంతోనే 2007లో ఏపీపీఎస్‌సి గ్రూప్-1 ద్వారా ఎంపికైన వీరు తొలిసారిగా పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ఎంతో సమర్థవంతంగా విధులను నిర్వహించి మంచిపేరు తెచ్చుకున్నారు. అనంతరం ఉమ్మడి తెలుగు రాష్ట్ర సచివాలయంలో జిఎడి సర్వీసెస్ విజిలెన్స్ ఎస్‌డిసిగాను, కాకినాడ ఎస్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గాను, విశాఖలో జిల్లా పర్యాటక శాఖ అధికారిగాను, సెట్విస్ సిఇఓగాను పలు హెూదాల్లో పని చేశారు. ఏజేసిగా బాధ్యతలు చేపట్టిన వీరికి రెవెన్యూ, కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో పాటు పలు శాఖల జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు.

## స్వశక్తితో రూపొందుతున్న నౌకల సేవలు భేష్

సందర్భంగా మంత్రి సీతారామన్ నేవల్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణకు, దేశానికి భారత నౌకాదళం చేస్తున్న సేవలు అమోఘమన్నారు. అలాగే సొంత సాంకేతికతతో మనకు మనమే నిర్మించుకుంటున్న నౌకలు తదితర విషయాలపై ఆమె మాట్లాడారు. దీనివల్ల ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా మనకు కావాల్సిన నౌకలు, నావికా సదుపాయాలు కల్పించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు నావికా దళాధికారుల గౌరవ వందనం స్వీకరించి సమావేశంలో పాల్గొన్నారు.

# ఆరు నెలలపాటు ప్రజాక్షేత్రంలో వైఎస్ జగన్




హైదరాబాద్ : మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిలాగానే ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూడా పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటారని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. 5కోట్ల మంది భవిష్యత్ కోసం వైఎస్ జగన్ పోరాడుతున్నారన్నారు. చంద్రబాబు అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టడమే లక్ష్యంగా వైఎస్ జగన్ ప్రజా సంకల్పం పేరుతో పాదయాత్ర జరుగుతుందని తెలిపారు. నవంబర్ 6 నుంచి మొదలై దాదాపు ఆరు నెలల పాటు కొనసాగుతుందని చెప్పారు. ఎంపీ మేకపాటి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్‌ఆర్ సీపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితే ప్రజాహిత కార్యక్రమాలు అమలు అవుతాయన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని, నవంబర్ 6 నుంచి వైఎస్ జగన్ చేపట్టే పాదయాత్రలో ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ సంతకాల సేకరణ జరుగుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే అన్నిరకాలుగా అభివృద్ధి చెందుతుందని, హోదా విషయంలో 5కోట్ల మంది హక్కును చంద్రబాబు కాలరాశారని అన్నారు.

నవంబర్ 6 నుంచి వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభిస్తారు. 45 లక్షలమంది కుటుంబాల్లో సుమారు 2కోట్లమందిని వైఎస్ జగన్ కలుస్తారు. 20వేలమందికి పైగా కార్యకర్తలతో భేటీ అవుతారు. 10వేలకు పైగా గ్రామాల్లోని జనంతో మమేకం అవుతారు. 50 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర ఉంటుంది. దాదాపు 5వేలకు పైగా దారి వెంబడి 125 రోజులు రచ్చబండ కార్యక్రమాలు ఉంటాయి. రచ్చబండలో ప్రత్యేక హోదా కోరుతూ సంతకాల సేకరణ ఉంటుంది. మొదట నాలుగు నెలల్లో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు ఉంటాయి. అలాగే హామీల అమలుపై రచ్చబండలో చర్చతో పాటు పల్లెల్లో ప్రజల అవసరాలు ఏంటో తెలుసుకుంటాం. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఎన్నికలు మా మేనిఫెస్టో. పాదయాత్ర జరిగే తీరు 2019 ఎన్నికల లక్ష్యంగా ప్రణాళిక. అందుకనే ప్రజా సంకల్పం పేరుతో పాదయాత్ర. బెటర్ ఆంధ్రప్రదేశే లక్ష్యమని వైఎస్ జగన్ చెప్పారు. వచ్చే నెల 6న ఇడుపులపాయలో ఉదయం 11 గంటలకు వైఎస్ జగన్ పాదయాత్ర ప్రారంభం అవుతుంది. అని వారు తెలిపారు.



**37వవార్డు పరిధిలో గల రంజి ఏస్టేట్ గ్రామంలో నివసిస్తున్న వానపల్లి కనకారావు అకస్మాత్తుగా మరణించటంతో 37వవార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన చంద్రన్న భీమా పథకం ద్వారా 5000/- రూపాయలు మరియు గంకల అప్పారావు తన సొంతనిధులనుండి 1000/- రూపాయలు ధన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో జన్మ భూమి కమిటీ సభ్యులు, ఈతలపక చంటి, కామడ వేంకటేష్, మొర్త రాజారావు తదితరులు పాల్గొన్నారు.**

# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య కె.రామమోహనరావు పదవీ బాధ్యతలు స్వీకరణ



రామమోహనరావును అభినందిస్తున్న రెక్టార్ గాయిత్రీ దేవి

ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య కె.రామ మోహన రావు నియమితు లయ్యారు. గురువారం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో రామ మోహన రావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి పుష్పగుచ్ఛం అందజేసి రామ్మోహన రావును అభినందించారు.

నాగార్జున వర్సిటీ మాజీ వీసీ ఆచార్య వి.బాలమోహన దాస్, ఏయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య సుబ్రహ్మణ్యం, తదితరులు అభినందించారు.

# ఈ రోడ్డుకు మోక్షం లేదా?

## నానా అవస్థలు పడుతున్న ప్రజలు



సబ్బవరం: మండల కేంద్రం దరి కొత్తరోడ్డు నుండి తవ్వవానిపాలెం వెళ్ళే రోడ్డు దారుణాతి దారుణంగా వుంది. ఈ మార్గం గుండా వెళ్ళే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఎక్కడ చూసినా గొయ్యిలు, రాత్రి వేళల్లో బైక్‌లపై ప్రయాణం చేస్తున్నవారు ఇబ్బందులకు గురి అవుతున్నారు. తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నారు. నాలుగు సంవత్సరంలనుండి ఇబ్బందులకు గురి అవుతున్నామని ఇటుగా ప్రయాణం చేస్తున్నవారు వాపోతున్నారు. వర్షం పడినప్పుడు గొయ్యిలు నిండిపోయి రోడ్డుతో సమానం అయినప్పుడు గొయ్యిలు ఎక్కడ ఉన్నాయో తెలియక తికమకపడి బైక్‌లతో ప్రయాణిస్తున్న వాహనదారులు యాక్సిడెంట్‌లకు గురి అవుతున్నారు. అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న తెలుగుదేశం ప్రభుత్వం రోడ్లు వేయించామని చెబుతున్నారు. ఇదే నా రోడ్లు వేయించడమని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. ప్రజలు నానా అవస్థలు పడుతున్న చూసి చూడనట్లుగా వుండడం మంచిదేనా అని స్థానిక ప్రజలు అంటున్నారు. మండలంలో అనేక రోడ్లు చిధ్రమయిపోయి వున్న ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మన ఎమ్మెల్యే బండారు నిధులు మంజూరయ్యాయని చెబుతున్నా ఇంతవరకు రోడ్డు వేయలేదని ప్రజలు వాపోతున్నారు.

# నేడు గాలి భీమవరం, రాయవరపు అగ్రహారంలో ఇంటింటా తెలుగుదేశం



**టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎం.మహలక్ష్మినాయుడు**

సబ్బవరం: మండలంలోని గాలి భీమవరం, రాయపుర అగ్రహారం పంచాయితీల్లో నేడు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం జరుగునని గురువారం మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం 9గంటలకు గాలి భీమ వరంలో, మధ్యాహ్నం 12 గంటలకు రాయపుర అగ్రహారం పంచాయితీల్లో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, నియో జకవర్గం ఇన్‌ఛార్జి బండారు అప్పల నాయుడు హాజరవుతారని తెలిపారు. కావున టీడీపీ ద్వితీయ శ్రేణి నాయ కులు, కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ నెల 28వతేదీన ఉదయం 10గంటలకు మల్లు నాయుడు పాలెం గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించబడునని ఆయన తెలిపారు.

## 31న పైడిపుట్టలో

# 'అల్లూరి రచ్చబండ' ప్రారంభోత్సవం

అడ్డతీగల : రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో అడ్డతీగల మండలం పైడిపుట్ట గ్రామంలో 'విప్లవజ్యోతి' అల్లూరి సీతారామరాజు పంచాయతీలు నిర్వహించిన 150 సం॥రాల నాటి రావిచెట్టు వద్ద నిర్మించిన 'అల్లూరి రచ్చబండ' ఈనెల 31వ తేదీ మంగళ వారం ఉదయం 10 గం॥లకు రంపచోడవరం ఎఎస్పీ అడ్నాన్ నయీం అస్మి ప్రారంభిస్తారని రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజనుల ఆరాధ్యదైవం, అల్లూరి పూజలుచేసిన 'గంగాలమ్మ తల్లి' విగ్రహాన్ని రచ్చబండపై ప్రతిష్ఠిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎంపిపి అన్నం సత్తిబాబు, వేటమామిడి సర్పంచ్ బాపిరాజు, సిఐ ఎ.మురళీ కృష్ణ, ఎస్సై వై.గణేష్‌కుమార్, పవనగిరి స్వామిజీ తణుకు వెంకట్రామయ్య తదితరులు పాల్గొంటారన్నారు. గురువారం పడాల 'గంగా లమ్మ తల్లి' విగ్రహాన్ని పైడిపుట్ట తీసుకు వచ్చారు. రచ్చబడ పనులను పరిశీలించారు. పడాల వెంట సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన శ్రీను (స్టార్ శ్రీను), పైడిపుట్ట అల్లూరి యూత్ సర్కిల్ నేత విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 28న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్ జిల్లాకు రాక

విజయనగరం : రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్ అక్టోబరు 28, 29 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారు. ఆరోజు ఉదయం 9.30 గంటలకు జిల్లాకు చేరుకొని ఉదయం 9.45 గంటలకు జిల్లా న్యాయసేవా సంస్థలో జరిగే న్యాయాధికారుల వర్క్‌షాప్‌లో పాల్గొంటారు. 29న ఉదయం ఉదయం 10.30 గంటలకు జిల్లా న్యాయస్థానంలో జరిగే న్యాయాధికారుల కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు జిల్లా న్యాయస్థానాల సముదాయంలో నిర్మించిన బార్ అసోసియేషన్ గ్రంథాలయం, కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తారు. అదేరోజు సాయంత్రం విశాఖ మీదుగా హైదరాబాద్ చేరుకుంటారు.

## గుంతలు పడ్డ రోడ్లతో

# పొంచి ఉన్న ప్రమాదాలు



అచ్యుతాపురం: వాహన దారులు హెల్మెట్ ధరించాలన్న సంగతేమో గాని ముందుగా గుంతల పడ్డ రోడ్లతో ప్రమాదాల భారిన పడు తున్నామని వాహన చోదకులతో పాటు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పడిన రోడ్ల వలన ప్రమాదాలు జరుగుతున్నా సంబందిత అదికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం పట్ల పలు ఆరోపణలు వాహనదారులు, ప్రజల నుండి వెళ్ళువెత్తుతున్నాయి. ముందుగా ద్వంసమైన, గుంతలుపడ్డ రోడ్లను బాగు చేయాలని ఆ తరువాత ట్రాఫిక్ నిబందనల గురించి మాట్లాడాలని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు.

మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలి నుండి అనకాపల్లి వెళ్ళే రహదారిలో తిమ్మరాజుపేట వరకూ చాలా చోట్ల అలాగే పూడిమడక వెళ్ళే రహదారిలో మోకాలు లోతులో రోడ్లపై గుంతలు పడటం వలన వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ గుంతలు పడ్డ రోడ్లపై తిరుగుతున్న వేలాది మంది వాహన దారులు అలాగే సెజ్‌కు వెళ్ళే కార్మికులు తీవ్ర ఇబ్బందికి గురౌతున్నారు. రాత్రిపూట, వర్షాలు వచ్చినపుడు ఈ మార్గాలలో వెళ్ళేటపుడు గుంతల వలన నిత్యం పలువురు ప్రమాదాల భారిన పడుతున్నారు. పగటిపూట కూడా ఈ రోడ్లగుండా ప్రయాణించేటపుడు ఆదమరిచి వాహనాలు నడిపితే ప్రమాదాలు తప్పవన్నట్లుగా ఉన్నాయి. రోడ్లు గుంతలు పడి అద్వానంగా ఉన్నా సంబందిత అదికారులు, పాలకులు పట్టించుకోకపోవడంపై ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పాలకులు, అదికారులు ఈ గుంతలు పడ్డ రోడ్లపై తిరుగుతున్నా రోడ్లను బాగుచేయాలన్న ఆలోచన రాకపోవడం సిగ్గుచేటని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, సంబందిత అదికారులు స్పందించి రోడ్ల మద్యలో ఏర్పడిన గుంతలను పూడ్చాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

# 49వ వార్డులో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన



సింధియా: జీవీయంసీ 49వ వార్డులో రహదారి నిర్మాణ పనులకు వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్ శంకుస్థాపన చేసారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుమారు రూ. 20లక్షలతో మల్కాపురం ప్రధాన రహదారి నుంచి కృష్ణాబార్ మీదుగా ప్రకాష్‌నగర్‌కు వెళ్ళే బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలి పారు. స్థానిక తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం తెదేపాతోనే సాధ్య మని అన్నారు. వార్డులో గడ చిన మూడున్నర కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, నగర తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి, నాయకులు జోజి బాబు, శ్యామల, సర్వసిద్ది శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతలో పారిశుధ్య కార్మికులు ముందుండాలి



సింధియా: వార్డులోని ప్రతీ ప్రాంతాన్ని శుభ్రపర్చటలో పారిశుధ్య కార్మికులు ముందుండాలని, చెత్త సేకరణలో నిర్లక్ష్య వద్దని జోన్-4 ఎఎమ్‌హెచ్‌ఓ మరుళీ మోహన్ పారిశుధ్య కార్మికులకు సూచించారు. గురువారం ఉదయం జీవీయంసీ 49 వార్డు మల్కాపురం, ప్రకాష్‌నగర్ , గాంధీజివీది, గొల్లవీధి తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పారిశుధ్య కార్మికుల తీరుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జి సోమేష్ వార్డులోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. మరిడిమాంభ కళ్యాణ మండపం వద్దనున్న మరుగుదొడ్డి గత కొంతకాలంగా తెరవకపోవడం వలన స్థానికులు పలు ఇబ్బందులను ఏదుర్కోంటున్నారని, అలాగే నగరాల వీధిలోని ప్రభుత్వ ఆసుపత్రిని సకాలంలో తెరవకపోవడం, సిబ్బంది పనితీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే వార్డులోని చాలా ప్రాంతాలలో పారిశుధ్యం కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పనులను సరిగ్గా నిర్వహించడం లేదని దీనివలన ఎక్కడ బడితే అక్కడ చెత్త పేరుకుపోయి నానా ఇబ్బందు లను ఏదుర్కోనవలసి వస్తుందని తెలిపారు. తక్షిణమే చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన ఏఎమ్‌హెచ్‌ఓ పనులన్నీ సక్రమంగా జరిగేటట్లు చర్యలు చేపడామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఏఎమ్‌హెచ్‌ఓ వెంట పారిశుధ్య సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తదితరులున్నారు.

# మహిళలపై తెదేపా నాయకులు కిరాతకంగా ప్రవర్తించడం సిగ్గుచేటు

**-మహిళలకు రక్షణ కల్పించడంలో తెదేపా విఫలం**

**-గాజువాక వైకాపా మహిళా విభాగం**




గాజువాక: చోడవరం బుచ్చియ్యపేట గ్రామంలో తెదేపా నాయకులు చేస్తున్న భూకబ్జాను అడ్డుకున్న ఇద్దరు మహిళలపై తెదేపా నాయకులు కిరాతకంగా ప్రవర్తించడం సిగ్గుచేటని, తెదేపా ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన గౌరవం ఇదేనా? అంటూ రాష్ట్ర మహిళలకు రక్షణ కలించడంలో తెదేపా పూర్తిగా విఫలంమయ్యిందని మండిపడ్డారు. గాజువాక నియోజకవర్గ వైయస్‌ఆర్ కాంగ్రేస్ పార్టీ మహిళా విభాగం ధ్వజమెత్తింది. ఇందుకు నిరసనగా గురువారం జీవీయంసీ గాజువాక జోన్ -5 కార్యాలయం మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వైయస్‌ఆర్ కాంగ్రేస్ పార్టీ మహిళా విభాగం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట గ్రామంలో భూ కాబ్జాకు పాల్పడిన తెదేపా నాయకులను అడ్డుకున్న వెంకటలక్ష్మి, మహాలక్ష్మి అను ఇద్దరు మహిళలపై అనుచితంగా ప్రవర్తించి, వారి కాళ్ళు చేతులు కట్టి, నోట్లో గుడ్డలను కూరి, వారిపైఅత్యాయత్నానికి పాల్పడడం అత్యంత దారుణమని మండిపడ్డారు. మహిళలని గౌరవం లేకుండా వారిపై అనుచితంగా ప్రవర్తించడం కిరాతకమని ఆగ్రహం వ్యక్తం చేసారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆడవాళ్ళు నా ఆడపడుచులంటూ ప్రసంగాలివ్వడం, మరోపక్క తమ పార్టీకి చెందిన నాయకులు ఆడవాళ్ళపై చేస్తున్న ఆరాచకాలు దుర్మార్గమని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర నాయకులు కార్యకర్తలకు మహిళలపట్ల గౌరవం,దయ, జ్ఞానం,మంచి బుద్ది కల్గి ఈ రాష్ట్రంలోని మహిళలను గౌరవించే విధంగా వారికి జ్ఞానం కలిగించేలాగ చేయాలని కోరుతూ జాతిపిత మహాత్మాగాంధీకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. గతంలో యం.ఆర్.ఓ వనజాక్షిని జిత్తుపట్టుకొని ఈడ్చిన స్పందించలేదని, విద్యార్థిని రిషికేసిరిని కూడా అత్య చేసిన ప్రభుత్వం స్పందించలేదని, మహిళా ఎమ్మెల్యే రోజాను అసెంబ్లీకి ఒక సం.పాటు సస్పెండ్ చేయడం ఇది ముమ్మాటికి మహిళలను అవమానపర్చడమే ఈ ప్రభుత్వం యొక్క ముఖ్యఉద్దేశ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ మహిళలందరూ బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్డపూడిపరదేశి, జి.రోజారాణి, కరణంలక్ష్మి, కె.కనకలక్ష్మి, కటికల కల్పన, సత్యవతి,రామనారాయణ, యన్.కుమారి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార బాధితురాలికి న్యాయం చేస్తాం మహిళా కమిషన్ ఆమెకు అండగా వుంటుంది

## 28న మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి రాక



విజయనగరం : బొబ్బిలిలో జరిగిన ఘటనలో గాయపడిన యువతికి మహిళా కమిషన్ అండగా వుంటుందని, ఆమెకు పరిహారం అందించడంతో పాటు ఆమెకు న్యాయం జరిగే వరకు ఆమె తరపున పోరాడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యు రాలు కొయ్యాన శ్రీవాణి చెప్పారు. విజయ నగరంలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని గురువారం ఆమె పరామర్శించి ఓదార్చారు. ఘటన జరిగిన విధానాన్ని తెలుసుకొని ఆమెకు అందిస్తున్న చికిత్సపై ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. సభ్యసమాజం తలదించుకొనే ఇటువంటి సంఘటనల్లో బాధితులకు న్యాయం జరగడంతోపాటు నింది తులకు కఠినంగా శిక్ష పడే దిశగా తమ కమిషన్ కృషి చేస్తుందన్నారు.

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి నన్నపనేని రాజకుమారి ఈనెల 28న జిల్లాకు వస్తున్నారని, బాధిత యువతిని ఆరోజు ఉదయం 10.30 గంటలకు పరామర్శిస్తారని తెలిపారు. ఈ అంశంపై జిల్లా అధికారులతో కలసి చర్చిస్తారని చెప్పారు. ఆరోజు ఉదయం 11.30 గంటలకు జిల్లాపరిషత్ అతిథిగృహంలో మీడియాతో మాట్లాడతారని పేర్కొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## బలమైన నాయకుడు జిన్‌పింగ్

ప్రపంచమంతా ఊహించినట్టుగానే చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత జి జిన్‌పింగ్ అత్యంత శక్తిమంతుడిగా ఆవిర్భవించారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశాధ్యక్షుడిగా, కేంద్ర సైనిక కమిషన్ చైర్మన్‌గా చైనాలోనే కాదు, ప్రపంచంలోనే అత్యంత బలమైన నాయకుడిగా జిన్‌పింగ్ అవతరించారు. ఇటీవల జరిగిన 19వ పార్టీ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా జిన్‌పింగ్ పదవీ కాలం మరో ఐదేండ్లు ఖరారయింది. ఇప్పటికే ఐదేండ్లపాటు పదవిని అనుభవించిన జిన్‌పింగ్ మరో పర్యాయం కొనసాగడంలో ఆశ్చర్యమేమీ లేదు. జిన్‌పింగ్‌కు ముందున్న నాయకులు కూడా రెండు పర్యాయాలు పాలించి వైదొలిగారు. కానీ జిన్‌పింగ్ గత నాయకులకు మించిన అధికారాన్ని హస్తగతం చేసుకొని తన అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలనే ప్రయత్నాలు సాగించడమే విశేషం. మావో మరణానంతర కాలంలో- పార్టీని సమిష్టిగా నడిపించాలని, ఒక నాయకుడు రెండు పర్యాయాలకు మించి పాలించకూడదని ఒక అలిఖిత సంప్రదాయం ఏర్పడ్డది. చైనాలో ఏకపార్టీ నిరంకుశ వ్యవస్థ అమలులో ఉన్నప్పటికీ, జిన్‌పింగ్ అధికారానికి రావడానికి ముందు పార్టీలో సమిష్టి నాయకత్వం ఉండేది. కానీ 2012లో జిన్‌పింగ్ చేతికి పగ్గాలు వచ్చిన తరువాత పాత వ్యవస్థలను ధ్వంసం చేసి తన కేంద్రంగా కొత్త వ్యవస్థను నిర్మించుకున్నారు. జిన్‌పింగ్ ఆలోచనా విధానం అంటూ తన పేర సిద్ధాంతాన్ని పార్టీ నిబంధనావళిలో చేర్పించారు. మావో తరువాత ఈ విధంగా తన పేరును, సిద్ధాంతాన్ని పార్టీ నిబంధనావళిలో చేర్పించుకున్నది జిన్‌పింగ్ మాత్రమే. గతంలో పార్టీ ప్రధాన కార్యదర్శులుగా పనిచేసిన వారు దిగిపోవడానికి చివరి ఐదేండ్ల ముందు వారసుడిని గుర్తించేవారు. కానీ జిన్‌పింగ్ తన తరువాత నాయకుడిగా ఎవరూ లేని పరిస్థితిని పొలిట్‌బ్యూరో స్థాయి సంఘంలో సృష్టించారు. జిన్‌పింగ్ పోవడి చూస్తుంటే, వచ్చే ఐదేండ్ల తరువాత ఆయన దిగిపోక పోవచ్చుననీ, ఒకవేళ పార్టీ పదవి వదులుకున్నా, పరోక్షంగా పట్టు కాపాడుకోవాలని ప్రయత్నిస్తారని స్పష్టమవు తున్నది. పార్టీ నిర్మాణాలన్నీ ఇప్పటికే జిన్‌పింగ్ విధేయులతో నిండిపోయాయి. జిన్‌పింగ్ 2012లో అధికారానికి వచ్చిన వెంటనే తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం ప్రారంభించారు. అప్పటి వరకు వివిధ రంగాలలో నిర్ణయాత్మక పాత్ర వహిస్తున్న వ్యవస్థల కు ప్రత్యామ్నాయంగా సెంట్రల్ లీడింగ్ గ్రూప్స్ తన ఆధ్వర్యంలో పని చేసే కొత్త వ్యవస్థలను సృష్టించారు. ఆర్థిక సంస్కరణలకు సంబంధించిన బృందం కీలకమైనది. దీనికి తోడు ఇంటర్‌నెట్ భద్రత పేర మరో బృందాన్ని సృష్టించారు. జాతీయ భద్రతా కమిషన్‌ను కూడా ఏర్పాటు చేసుకోవడంతో ఇక జిన్‌పింగ్ కు ఎదురులేకుండాపోయింది. అధికారానికి వచ్చిన అనతికాలంలోనే జిన్‌పింగ్ చేపట్టిన అవినీతి నిర్మూలన కార్యక్రమం దిగ్భ్రాంతికరమైనది. పార్టీలో పై స్థాయి నుంచి కింది వరకు కీలక పాత్ర పోషిస్తున్న లక్షలాదిమందిని తొలిగించారు. ఈ విధంగా పార్టీలోని ప్రత్యర్థి వర్గాలకు చెందిన వారిని తొలిగించడమే కాకుండా అనేక మందిని జైలు పాలు చేశారు. పార్టీలోనే కాకుండా, ప్రభుత్వంలో, సైనిక దళాల్లో సంస్కరణల పేరుతో, అవినీతి నిర్మూలన పేరుతో ప్రత్యర్థులను నామరూపాలు లేకుండా చేసి అన్ని వ్యవస్థల్లో, అన్ని స్థాయిల్లో తన విధేయులను నియమించుకున్నారు. ఐదేండ్ల కాలంలో దేశంలోని అన్ని వ్యవస్థల్లో జిన్‌పింగ్ పట్టు బిగుసుకుపోయింది. ఇటీవల జరిగిన పార్టీ మహాసభలో జిన్‌పింగ్ ఆధిపత్యం సుస్థిరమైపోయింది. కొత్త యుగంలో చైనా లక్షణాలతో కూడిన సామ్యవాదం అనే పేర జిన్‌పింగ్ ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో పాఠాలుగా ప్రవేశపెడుతారు. జిన్‌పింగ్ చైనాను పూర్తిగా తన చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి పావులు కదుపుతున్నారనడంలో సందేహం లేదు. 1978లో డెంగ్ జియాపింగ్ మార్గదర్శకత్వంలో చైనా పెట్టుబడిదారీ బాట పట్టిన తరువాత ఆర్థిక సంస్కరణలను వేగంగా అమలు చేస్తున్నది. అయితే రాజకీయ సంస్కరణలను మాత్రం అమలు చేయకుండా అదే ఏకపార్టీ పాలనను కొనసాగిస్తున్నది. ఆర్థిక సంస్కరణల వల్ల కలిగే అనర్థాలు సామాజిక సంక్షోభాలకు దారి తీయడం సహజం. అయితే ఏకపార్టీ వ్యవస్థ అందులోనూ బలమైన కమ్యూనిస్టు పార్టీ పాలన ఉండటం వల్ల ప్రజల అసంతృప్తిని వ్యక్తీకరించే దారులు మూసుకుపోయాయి. ఆర్థికంగా విదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచిన చైనా క్రమంగా రాజకీయంగా కూడా ఉదారవాద వ్యవస్థగా మారుతుందనే ఆశలు ఉండేవి. కానీ జిన్‌పింగ్ నిరంకుశ విధానాల వల్ల ఆ అవకాశం ఇప్పట్లో లేదనే అభిప్రాయం కలుగుతున్నది. కమ్యూనిస్టు పార్టీ పట్టు బిగిసిపోయి ఉండటం వల్ల పేదలు చౌకగా లభించే కూలీలుగా మారిపోయారు.

## హార్దిక్ పటేల్‌కు కోర్టులో ఊరట



అహ్మదాబాద్ : పాటిదార్ కోటా ఉద్యమ నేత హార్దిక్ పటేల్‌కు బెయిలు లభించింది. విస్‌నగర్ కోర్టు ఆయన సమర్పించిన పూచీకత్తును ఆమోదించి, బెయిలు మంజూరు చేసింది. బుధవారం ఇదే కోర్టు నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. విస్‌నగర్‌లో బీజేపీ నేత హృషీకేశ్ పటేల్ కార్యాలయం విధ్వంసం కేసులో ఆయన కోర్టుకు హాజరుకావడంలో విఫలమైనందుకు నాన్ బెయిలబుల్ వారంట్ జారీ చేసింది. 2015లో కోటా ఉద్యమం విస్‌నగర్ నుంచే ప్రారంభమైంది. నిరసన ప్రదర్శన సందర్భంగా జరిగిన విధ్వంస కాండలో హృషీకేశ్ పటేల్ కార్యాలయాన్ని విధ్వంసం చేశారంటూ హార్దిక్ పటేల్‌తోపాటు మరో 17 మందిపై కేసు నమోదు చేశారు.

## షాహిద్ నివాసంపై ఎన్ఐఏ మెరుపుదాడి


న్యూఢిల్లీ: హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయీద్ సలావుద్దీన్ కుమారుడు సయీద్ షాహిద్ యూసఫ్ ఇంటిపై ఎన్ఐఏ అధికారులు మెరుపుదాడి చేశారు. గురువారం తెల్లవారు జామున కశ్మీర్‌లోని బుద్గాం జిల్లా సోయబగ్ గ్రామంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. సుమారు 4:30 గంటల ప్రాంతంలో షాహిద్ ఇంటికి వెళ్లిన అధికారులు ఉదయం 7 గంటలకల్లా సోదాలు ముగించుకుని తిరిగివెళ్లారు.

ఉగ్రవాద సంస్థలకు నిధులు అందజేస్తున్న కేసులో ఎన్ఐఏ పోలీసులు షాహిద్‌ను మంగళవారం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీ కోర్టు అతడిని ఏడురోజుల పాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది.

కాగా తన తండ్రి సలావుద్దీన్ ఆదేశాల మేరకు కశ్మీర్‌లో తీవ్రవాద కార్యకలాపాల కోసం హిజ్బుల్ కేడర్ల నుంచి నిధులు తీసుకున్నట్టు షాహిద్ అంగీకరించినట్టు అధికారులు వెల్లడించారు.

## నవాజ్ షరీఫ్‌కు అవినీతి కేసులో గట్టి ఎదురు దెబ్బ


ఇస్లామాబాద్ : పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్‌కు అవినీతి నిరోధక కోర్టు ఝలక్ ఇచ్చింది. ఆయనకు బెయిలు ఇవ్వదగిన అరెస్టు వారంటును జారీ చేసింది. పనామా పేపర్స్ లీక్‌లో వెల్లడైన రెండు అవినీతి కేసుల్లో ఈ చర్య తీసుకుంది. ఫ్లాగ్‌షిప్ ఇన్వెస్ట్‌మెంట్ కేసు, అల్-జజీరా స్టీల్ మిల్స్, హిల్ మెటల్ ఎస్టాబ్లిష్‌మెంట్ కేసుల్లో ఈ వారంటు జారీ అయింది.



షరీఫ్ ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. ఆయన సతీమణి కల్సుమ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆమెకు లండన్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది. అవినీతి కేసుల్లో ఆయనపై ఆరోపణలు వచ్చినప్పటి నుంచి ఆయన పాకిస్థాన్ వెళ్ళలేదు, కోర్టుకు హాజరు కాలేదు.

నవాజ్ షరీఫ్, ఆయన కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు రావడంతో సుప్రీంకోర్టు ఆయనను ప్రధాన మంత్రి పదవికి అనర్హుడిగా ప్రకటించింది. అనంతరం నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో సెప్టెంబరు 8న మూడు కేసులను నమోదు చేసింది.

## తెలుగు పదానికి ఇంటర్ నేషనల్ గుర్తింపు




హైదరాబాద్: 'అన్న' అంటే తెలుగులో, తమిళంలో సోదరుడు అని అర్థం. ఈ పదానికి ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ప్రముఖ ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ డిక్షనరీలో ఈ పదానికి చోటు దక్కింది. గత నెల అప్‌డేట్ చేసిన ఈ నిఘంటువులో తాజాగా తెలుగు, ఉర్దూ, తమిళం, హిందీ, గుజరాతీ తదితర భాషలకు చెందిన 70 భారతీయ పదాలను చేర్చారు.

రూపాయిలో ఆరో వంతుకు సూచికగా ఇంతకుముందు 'అణా' ( Anna) అనే పదం ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులో ఉండేది. ఇప్పుడు అదే ఆంగ్ల పదాల స్పెల్లింగ్ అన్న, అన్నన్ పదాలను నిఘంటువులో చేర్చారు. ఉర్దూ పదం 'అబ్బా' (తండ్రి)ను నిఘంటువులో పొందుపర్చారు. అచ్ఛా, బాపు, బాడా దిన్, బచ్చా, సూర్య నమస్కార్ వంటి పదాలు ఈ నిఘంటువులో చోటు సంపాదించాయి.

## తమిళం రాదనుకుని.. బౌలర్‌కు సలహాలు

ముంబయి: తనకు తమిళం రాదనుకుని హేమంగ్ బదాని బౌలర్లకు ఆ భాషలోనే సూచనలిచ్చాడని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ తెలిపారు. ప్రముఖ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశాయ్ రచించిన పుస్తకం డెమోక్రసీస్ ఎలెవన్- ద గ్రేట్ ఇండియన్ క్రికెట్ స్టోరీ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి మాజీ కెప్టెన్లు సునీల్ గావస్కర్, అజిత్ వాడేకర్, అజహరుద్దీన్, పలువురు మాజీ క్రికెటర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సచిన్ తన క్రికెట్ కెరీర్‌లోని కొన్ని ఆసక్తికర అంశాలను పంచుకున్నాడు. ఒకసారి దేశవాళీ మ్యాచ్‌లో భాగంగా తమిళనాడు-ముంబయి మధ్య మ్యాచ్ జరుగుతోంది.

నేను స్ట్రైకింగ్‌లో ఉన్నాను. ఆ సమయంలో తమిళనాడు జట్టు సారథి హేమంగ్ బదాని నాకు తమిళ్ అర్థం కాదు అనుకుని బౌలర్‌కు సూచనలిస్తున్నాడు. నేను రెండు అడుగులు క్రీజు బయటికి వచ్చాను. మళ్లీ బౌలర్‌కు ఏదో చెప్పాడు.

దానికి అనుగుణంగా నేను మళ్లీ నా దిశ మార్చుకున్నాను. తమిళ్ నాకెలా అర్థమైందో బదానీకి అర్థంకాలేదు. సుమారు 15 ఏళ్లు భారత డ్రస్సింగ్ రూమ్‌లో గడిపాను. ఆ సమయంలో చెన్నై నుంచి వచ్చిన ఆటగాళ్లు ఉన్నారు. వారి ద్వారా నేను కొంచెం తమిళ్ నేర్చుకున్నాను. సాధారణంగా ఆటగాళ్లు వాడే మున్నాడి (ముందుకు), పిన్నాడి(వెనక్కి) పదాలు నాకు పరిచయమే. ఈ పదాలే బదానీ అప్పుడు వాడాడు అని సచిన్ వివరించాడు. ఈ వీడియోను బదానీ ట్విటర్ ద్వారా అభిమానులతో పంచుకున్నాడు.

## కవి సమయం

### 'సంస్కరించుకుందాం'

అంకితభావం... త్యాగనిరతి... సేవా ధృక్పథం లాంటి
ఆదర్శభావ లక్షణాల ఆనవాళ్లు అంతరించి పోతుంటే...
అవినీతి... ఉన్మాదం... ఉగ్రవాదపు పోకడల
ఊడలు పాకుతూ... ఉసురులు పోసుకుని... ఊపిరిలు హరిస్తుంటే...
విజ్ఞత... విలువలు... విధేయతలను జనం విస్మరిస్తుంటే...
మానవీయ సంబంధాలు మరుగున పడిపోతుంటే...
మమతానురాగాలు మసకబారి పోతుంటే...
ఘన సంస్కృతిని నేడు గెద్దల పాలు చేస్తుంటే...
ప్రగతీ ఉంది... దిగజారుడుతనం పెరిగింది
ఉపేక్షిస్తే... మన ఔన్నత్యాన్ని కోల్పోతాం
జాగృతమై మనం... సంస్కరించే దిశగా సాగుదాం...

...రచయిత
కె.వి.ఎస్. నరసింహం

## పంచాంగం

మాసం : కార్తీక సప్తమి ఉ. 10.50 ఉత్తరాషాడ
రా. 11.56 వ.ఉ. 6.19ల 8.04 వ.తె.

శుక్రవారం
27-10-2017

**మేషం** : ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్ర యాలు సామాన్యం. మీ ఆలో చనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అంది స్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలు గానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడి పోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. చేపట్టిన పనులు అర్థాంతరంగా ముగిం చాల్సి వస్తుంది. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించి నంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజ నకంగా సాగు తాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలంకరణలు, విలాస వస్తు వుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందు కుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **మకరం** :గృహంలో మార్పు లు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలో చనలు ఉంటాయి. విదేశీయాన యత్నాలలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చుకోకండి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదు రవుతాయి. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లోని వారి శ్రమకు తగిన ప్రతిఫలం కానరాదు. **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందు కుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. ఆరోగ్యం విషయంలో అధికమైన జాగ్రత్త అవసరం.

# గౌతమ బుద్ధుని చరిత్ర



క్రీస్తు పూర్వం 2556 సం॥లో శాక్య వంశం నందు శుద్ధోదన, మహా మాయ పుణ్య దంపతులకు సిద్ధా ర్థుడు జన్మించినాడు. తన 29వ ఏట శాక్య రాజ్యానికి, కొలియ రాజ్యానికి మధ్య జలాల పంపకాలలో ఘర్షణ తలెత్తి యుద్ధంగా మారినప్పుడు ఆ యుద్ధాన్ని వ్యతిరేకించిన కారణంగా రాజ్యాన్ని, భార్య బిడ్డలని వదిలి వైశాఖి పౌర్ణమినాడు మహాభి నిష్క్రమణ చేయడం జరిగింది. మానవాళికి అసలు దుఃఖం ఎందుకు వస్తుంది.

అని శోధించే భాగంలో అనేక గురువలని కలిసినా సమాధానం లభించక స్వయంగా తెలిసి కొనుటకు బుద్ధ గయ(పాట్నా) నందు 49రోజులు తనలో తాను శోధించుకుని (ధ్యానం ద్వారా) ప్రకృతి ధర్మాన్ని (అనిత్యత) పనులకు మూలమైన మనసుని ఆవిష్క రించడం జరిగింది.

అదేవిధంగా వైశాఖ పౌర్ణమి రోజున జ్ఞానోదయమైన సిద్ధార్ధుడు బుద్ధుడైనాడు.

దుఃఖానికి కారణం మితిమీరిన చెడు కోరికలు, అత్యాశ, కోపం, ద్వేషం, చెడు వ్యామోహం (ప్రియు లతో వియోగం, అప్రియులతో సహవాసం, పేదరికం, అసంతృప్తి, విచారాలు, నిరాశ మొ॥నవి) అని పేర్కొన్నారు.

ఆ కాలంలో దేవుడు, ఆత్మ, స్వర్గం, నరకం, యజ్ఞాలు, జంతుబలులు, మూఢనమ్మకాలు, కర్మకాండలు, పిండ దానాలు, కులాల బానిసత్వంతో అంతటా అజ్ఞానంతో కూడిన అంధకారం ఆవరించి ఉన్నది.

మనిషి ఆత్మ, పరమాత్మలను నమ్మడానికి కారణం తనలోని చెడు కోరకలను సమర్ధించుకోవడానికి వీటిన్నంటినీ రూపుమాపి గౌతమబుద్ధుడు తన ధర్మంలో మనిషి, మనసు, నీతి, సమత, స్వేచ్ఛ, సోదరభావం, ప్రజ్ఞ, కరుణ, శీలం, మైత్రి, స్వచ్ఛత, ప్రతీది అశాశ్వతం, ధనాపేక్ష లేకుండా కార్యాకారణ సిద్ధాంతం, నిర్మాణంతో విశ్వాన్ని వెలుగుతో నింపడం జరిగింది.

అనగా ఇంద్రియాలను అదుపుచేసి తన మనసుని జయించినప్పుడే అతను ప్రపంచ విజేత అని చెప్పడం జరిగింది.

ప్రతి మనిషికి కోపం, ద్వేషం, చెడు వ్యామోహాలను జయించి నప్పుడే ముక్తి అని ఆ మార్గాన్ని అష్టాంగమార్గం (లేదా) మధ్యమ మార్గం అంటారు.

### సంకీర్తన

అందులో 1)సరైన చూపు 2)సరైన ఆశయం 3)సరైన చర్యలు 4)సరైన వాక్కు 5)సరైన సంపాద 6)సరైన కృషి 7)సరైన ధ్యానం (కుశల బుద్ధి)లను పొందుపరచడం జరిగింది. పై వాటిని ఆచరిస్తే మనిషిలో చెడు కోరికలు, కోపం, ద్వేషం, వ్యామోహం తొలగిపోతాయి.

అదేవిధంగా మోక్షానికి శరీరాన్ని ఉపవాసాలతో పీడించడం, విపరీత సుఖభోగాలు అనుభవించడం తప్పు అని మనసులోని భ్రమలను తొలగించి తనను తాను అదుపుచేయడం ద్వారానే ప్రతి మనిషికి శాంతి, వాస్తవ దృష్టి ముక్తి, జ్ఞానాన్ని పొందినప్పుడు నిర్మాణ మార్గం లభిస్తుంది. ఈ విధంగా మనిషికి, వ్యవస్థకి వ్యక్తి సుఖం, సమిష్టి సుఖం లభింపచేసేదే అసలైన ధర్మం ని మనకు గౌతమబుద్ధుడు వివరించడం జరిగింది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## అధికారుల దృష్టికి రత్నంపేట కన్నంపేట రహదారి సమస్య

కొయ్యూరు : రత్నంపేట కన్నంపేట రహదారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బిజెపి యువమోర్చ ప్రతినిధి లోకులగాంధీ చెప్పారు. పాడి, రత్నంపేట, బకులూరు గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ రత్నంపేట కన్నంపేట రోడ్డు సమస్యను స్థానికులు ఆయనకు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైందని, పాడి గ్రామ సమీప కొండవాగుపై వంతెన పూర్తిగా శిథిలమైందని స్థానికులు చెప్పారు. ఈ విషయం అధికారులు దృష్టికి తీసుకెళ్లారా అని ప్రశ్నించగా దీనికి ఆయన స్పందిస్తూ అధిక వర్షాలకు జరిగిన నష్టాలను పరిశీలించి వెంటనే ఉన్నతాధికారుల దృష్టిలో పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అప్పలరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులకు పరామర్శ



విజయనగరం: స్థానిక జిల్లా జామి మండలం తాండ్రంగి గ్రామంలో యాసిడ్ దాడిలో గాయపడిన సాయి అనే బాలుడిని, బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామం వద్ద ఆటో డ్రైవరు దాడిలో గాయపడిన ఇద్దరు మహిళలు ఇజ్జురోతు స్వాతి, పావనిలను విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జిల్లా ఎస్పీ జి.పాలరాజు గురువారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, బాధితులను పరామర్శించారు. బాధితులు విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణలు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, బాధితులను పరామర్శించారు. జామి మండలం తాండ్రంగి గ్రామంలో యాసిడ్ దాడిలో గాయపడిన సాయి ఆరోగ్య పరిస్థితిని, చికిత్స అందుతున్న తీరును చికిత్స అందిస్తున్న మెడికల్ ఆఫీసరు డా॥ సత్య శ్రీనివాస్‌ను అడిగి ఆయన తెలుసుకున్నారు. యాసిడ్ దాడిలో గాయపడిన సాయి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం త్వరితగతిన అందేలా కృషి చేస్తానని, ఇందుకు జిల్లా కలెక్టరుతో తాను మాట్లాడుతానన్నారు. యాసిడ్ దాడికి పాల్పడిన గండి కృష్ణను వెంటనే అరెస్టు చేసి, జ్యుడిషయల్ రిమాండుకు తరలించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఆదే విధంగా బొబ్బిలి మండలం జగన్నాధపురం వద్ద గొల్లాదికి చెందిన ఆటో డ్రైవరు వంజరావు నరేష్ దాడిలో గాయపడిన ఇజ్జురోతు స్వాతి, పావనిలను కూడా జిల్లా ఎస్పీ పరామర్శించారు. కేసు త్వరితగతిన విచారణ జరిగే విధంగాను, రెండు మాసాలలోనే నిందితుడిని శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించు సమయంలో ఆయన వెంట జిల్లా అదనపు ఎస్పీ అట్టాడ వెంకటరమణ, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ బి.వి.జె.రాజు, విజయనగరం 1వ పట్టణ సిఐ బి.చంద్రశేఖర్, జామి ఎస్.ఐ లక్ష్మణరావు, మెడికల్ ఆఫీసరు డా॥ సత్య శ్రీనివాస్ ఇతర పోలీసు అధికారులు, వైద్య బృందం ఉన్నారు.

### జిల్లాపరిషత్ బాలికల హైస్కూల్‌లో

## ఎంఈఓ సునీత ఆకస్మిక తనిఖీ



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో మండల విద్యాధికారి సునీత ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన పథకము మేనో ప్రకారము విధ్యార్థులు అందరికీ పెడుతున్నారా లేదా అనే దానిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరము ఆమె మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం మెనో ప్రకారము పెట్టకపోతే ఎంతటివారికి అయిన కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆమె అన్నారు.


## దళితుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పార్వతీపురం: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే దళితులకు పెద్దపీఠ వేయడం జరుగుతుందని, దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం అహర్నిసలు కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, భూగర్భ, గనుల శాఖ మంత్రి ఆర్‌విఎస్‌కెరంగారావు అన్నారు. గురువారం పార్వతీపురం వచ్చిన వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు అనేక సంక్షేమ పథకాలు అందించడం కోసం రాష్ట్ర మంత్రివర్గం అహర్నిసలు కృషి చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్, ఎమ్మెల్సీలు ద్వారపురెడ్డి జగదీష్, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, వైస్‌ఛైర్మన్ బి.జయప్రకాష్ నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు కోలా వెంకటరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ముక్కల జయన్న, ఎంఆర్‌పిఎస్ నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు, కాగాన సాల్మాన్, బోగి రవి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకూ పెరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితులు

యలమంచిలి రూరల్ : యలమంచిలి పోలీస్‌స్టేషన్‌కు వచ్చే అగ్రిగోల్డ్ బాధితులు రోజురోజుకు పెరుగుతున్నారు. గత పది రోజులుగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విషయం తెలిసిందే. రోజుకు సుమారుగా 70 నుంచి 100 మంది వరకూ బాధితుల దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నామని పోలీసు సిబ్బంది తెలిపారు. సర్వర్ కొద్దిగా ఇబ్బంది పడటంతో గంటల తరబడి బాధితులు నిరీక్షిస్తున్నారు.

## దేశపాత్రునిపాలెం, పరవాడలో సిట్ బృందం



పరవాడ:విశాఖపట్నంలో భూకుంభకోణం బట్టబయలు అయిన సందర్భంగా జిల్లా అంతటా రెవిన్యూ అధికారులు జారీ చేసిన డిఫారమ్ భూములు బయటికి వచ్చాయి. డిఫారమ్ భూములు నిబంధనలుకు అనుకూలంగా జరిగాయా, లేదా అన్న విషయాలపై ప్రభుత్వము సిట్ బృందంతో ధర్యాప్తు చేస్తున్న విషయం విధితమే. దీనిలో భాగంగా గురువారము సిట్ అధికారులు ఏసిపిరంగరాజు నేతృత్వములో దేశపాత్రునిపాలెం రెవిన్యూలో గల రెండువందలఏడులో ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు మరియు డభైలో ఎనిమిది, తొమ్మిది మరియు డభైఐదులో ఒకటీలో గల సర్వేనెంబర్ లోగల భూమిని పరిశీలించారు.అదేవిధంగాపరవాడసర్వేనెంబర్ మూడు వందల పద్నలుగు గల ప్రభుత్వ భూమిని కూడా పరిశీలించారు. అనంతరము నివేదికను అధికారులుకు సమర్పిస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్ అర్ ఒ,విఅర్వో సన్యాశిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గరంగరంగా సాగిన మండల సమావేశం



మండల సమావేశంలో అధికారులను నిలదీస్తున్న సభ్యులు

కొత్తవలస: ఈ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభం నుంచి గరంగరంగా సాగింది. గతేడాది మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినప్పటికి క్షేత్రస్థాయి అర్హులైన రైతన్నలకు నష్టపరిహారం పంపిణీలో అన్యాయం జరిగిందని కొత్తవలస ఎంపిటిసి మేళాస్త్రీ అప్పారావు వ్యవసాయాధికారిని స్థానికంగా నీలదీసారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో తాత్కాలిక ఎంపిపి పొలమరశెట్టి రాజన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి కొళ్ళ రమణమ్మ హజరై మండలంలో 1686 రైతులకు కరువు నష్టపరిహారం 74 లక్షలు పంపిణీ చేసామని వ్యవవసాయాధికారి తెలపగా ఎంపిటిసి సభ్యులు మేళాస్త్రీ అప్పారావు, యల్లపు సూరిబాబు తెలిపారు. కరువు రైతుల నష్టపరిహారం పంపిణీలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని దీనిపై విచారణ జరిపించాలని సభలో ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే విధంగా భూమిలేని వారికి రాయితీలు ఇచ్చారని, భూమిలో పంటపోయి నష్టపోయిన పేద రైతులకు రాయితీలు ఇవ్వకుండా అన్యాయం చేసారని సంబంధిత శాఖ అధికారులను నిలదీసారు. మండలంలో ముసిరాం, సంతపాలెం, ఎం.ఆర్. పురం, చీడివలస, చీపురువలస, సుందరయ్యపేట, దేశపాత్రునిపాలెం, దెందారు, కొత్తవలస, మంగళపాలెం, వియ్యంపేట, వి.బి.పురం, నరపాం, దేవాడ, ఆర్.పి. పాలెం, గురివిందాడ, గనిశెట్టిపాలెం గ్రామాలలో కరువు గ్రామాలుగా ప్రభుత్వం గుర్తించి వారికి నష్టపరిహారం సబ్సిడీలు అందించింది. అయితే నిజమైన రైతులకు నష్టపరిహారం అందలేదని వీటిపై విచారణ చేయించాలని సభ్యులు డిమాండ్ చేశారు. దెందేరు గ్రామంలో ఇంకుడు గుంతలు బిల్లుల నేటి వరకు అందలేదని దెందేరు అధికారులను నిలదీసారు. దీనిపై ఎంపిడిఒ పి.నారాయణరావు స్పందిస్తూ త్వరలో బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. కరువు వచ్చిన చిన్నపాలెం ఇనాం రైతులకు, కొత్తూరు గ్రామంలో దేవస్థాన భూమి సాగు చేస్తున్న రైతులకు ఎటువంటి నష్టపరిహారం అందలేదని ఎంపిటిసి ఎం. కాశీ విశ్వనాధరావు ఆందోళన వ్యక్తం చేశారు. దీపం పథకం పంపిణీలో ప్రియదర్శిని గ్యాస్ ఎజెన్సీ అధిక రేట్లకు అమ్ముతున్నారని విచారణ జరపాలని, వాటిలో లక్షలాది రూపాయలు అవినీతి జరగిందని ఆరోపించారు. వీటిపై విచారణ చేస్తామని తహశీల్దార్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

రెవెన్యూ సమస్యలకు సంబంధించిన విషయాలపై ముందుగా తెలియజేస్తే, వివరాలతో సమాధానం సభకు తెలియజేస్తామని తెలిపారు. పిడుగు పడి మృతి చెందిన పశువులకు నష్టపరిహారం కోసం జిల్లా అధికారులకు నివేదికలు పంపామని వెటర్నరీ అధికారులు డాక్టర్ అరుణ, గాయిత్రి సభకు తెలిపారు. డాక్టర్ టి.గౌరీదేవి ఆస్పత్రి పథకాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎం.ఇ.ఒ. జి.శ్రీదేవి, ఇరిగేషన్ ఎ.ఇ. ఉమశ్రీ, విద్యుత్ ఎ.ఇ. బి.రవి, హౌసింగ్ ఎ.ఇ. ఇ.ఒ.పి.ఆర్.డి. నీలం అప్పలనాయుడు, వెలుగు ఎ.పి. ఉమామహేశ్వరరావు, ఉపాధి ఎ.పి.ఒ. రత్నములు, సి.డి.పి.ఒ. ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్-మహిళా కోటాపై సమావేశం




మాట్లాడుతున్న విజయలక్ష్మి

నర్సీపట్నం : నర్సీపట్నం అంబేద్కర్ కాలనీలో సిడబ్ల్యూఎస్, బిఎస్‌డబ్ల్యూ, సేర్ప్, ప్రగతిసిరి స్వచ్ఛంధ సేవా సంఘ వారు సంయుక్తంగా దళిత, గిరిజన సబ్‌ప్లాన్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంద్భంగా జిల్లా ఎస్సీసెల్ మహిళా అధ్యక్షురాలు గెడ్డం విజయలక్ష్మి మాట్లాడుతూ దళిత, గిరిజన జీవన ప్రమాణాలు పెంచి వారిని అభివృద్ధి పదంలోకి తీసుకువచ్చేందుకు ప్రవేశపెట్టిన ఉపప్రణాళిక లక్ష్యానికి దూరంగా ఉండిపోతుందని, రాష్ట్ర స్థాయి నుండి మండల స్థాయి వరకు సబ్‌ప్లాన్ నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించడం జరుగుతుందన్నారు.

అందులో స్త్రీలకు ముఖ్యంగా వ్యవసాయ కూలీలకు, విద్యాశిక్షణకు, గ్రామీణాభివృద్ధి, పరిశ్రమలు, ఖాదీ, ప్రాధమిక విద్య నుండి సెకండరీ విద్యవరకు మెరుగైన మార్పు కొరకు నిధులు కేటాయిస్తున్నా ఆ నిధులు సరైన స్థాయి అందటం లేదన్నారు. 2017-2018 సంవత్సరంకు గాను జిల్లాలో మండల కమిటీలు 3,702 మందిని ఎంపిక చేయగా వీరికి జిల్లాలో 79 కోట్లు మంజూరు చేయాలని 771 బ్యాంకు శాఖలకు పేర్లను పంపినా 32 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని, ఇది గడిచి 5 నెలలు కావస్తున్నా 86 మందికి రుణాలు ఇవ్వడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు జి.శ్రీనివాస్, డివిజన్ దళిత కన్వీనర్ ఆనంద్‌మోహన్, మండల దళిత కన్వీనర్లు ఎత్తుల సత్యనారాయణ, ఈశ్వరరావు, అప్పారావు పాల్గొన్నారు.

## ఇంటింటికీ టీడీపీకి విశేష స్పందన - ఎమ్మెల్యే చిరంజీవులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం: నియోజకవర్గంలోని అన్ని మండలాలతోపాటు పార్వతీపురం పట్టణంలో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. గురువారం పట్టణంలోని 23, 24 వార్డుల్లో ఇంటింటికి తెలుగుదేశంపార్టీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ స్టిక్కర్లను అంటించారు. అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకుని ప్రత్యేకయాప్‌ద్వారా నమోదుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి వారిని ఆదుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేదవాడి సొంతింటి కళ నెరవేర్చేందుకు ఎన్‌టిఆర్‌గృహకల్ప కింద ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.శ్రీదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు కోలా వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, కౌన్సిల్ సభ్యులు బార్నాల సీతారాం, సిహెచ్.వెంకటరమణ, జి.సత్య, జి.పార్వతి, జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పిన్నకిల్ ఆస్పత్రిలో

## రొమ్ము క్యాన్సర్‌కు శస్త్ర చికిత్స

విశాఖపట్నం: రొమ్ము క్యాన్సర్‌కు గురైన 34 ఏళ్ల మహిళ రోగికి అరుదైన ఫ్రీ ఫ్లాప్ శస్త్ర చికిత్స విధానంలో రొమ్ము క్యాన్సర్‌కు అధునాతన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామని ఆరిలోవలోని స్టార్ పిన్నకిల్ ఆస్పత్రి అంకాలజీ వైద్య విభాగ డాక్టర్ రఘువంశీ తెలియజేశారు. గురువారం ఆస్పత్రి ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్‌కి సంబంధించి పునర్నిర్మాణ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఆధునిక వైద్య పరికరాలతో ఫ్రీ ఫ్లాప్ విధానంలో శస్త్ర చికిత్స చేశామని అన్నారు. ఈ సమావేశంలో డా.పిఆర్‌కె.ప్రసాద్, డా.టి.సిద్ధార్ధ, వి.ఎస్.ప్రభాకర రావు, డా.మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జీపుజాతాను విజయవంతం చేయాలి



కొత్తవలస: నాణ్యమైన విద్య, ఉద్యోగాల భర్తీ కోసం ఎస్.ఎఫ్.ఐ., డి.వై.ఎఫ్.ఐ. చేపట్టిన జీపుజాతాను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఎస్.ఎఫ్.ఐ. నాయకులు పోస్టర్‌ని విడుదల చేశారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లాలో జీపుజాతా జరుగుతుందని ఎస్.ఎఫ్.ఐ. డివిజన్ నాయకులు కె.సన్యాశిపాత్రుడు తెలిపారు. 29న ఎస్.కోట నియోజకవర్గంలో జామి, ఎస్.కోట. ఎల్.కోట, గంట్యాడ, కొత్తవలస మండలాల్లో జీపుజాతా యాత్ర జరుగుతుందని, దీనిని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికే ఇంటింటికీ తెలుగుదేశం

### ఎంపీపీ సుకల రమణమ్మ



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ సుకల రమణమ్మ

నర్సీపట్నం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు అందుతున్నాయా..? లేదా.? సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్య మని నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. గురువారం వేముల పూడిలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమరు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజల నుండి తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. పింఛన్లు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందజేస్తామన్నారు. రాని వారు ఉంటే వారికి కూడా అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రికార్డుల స్వచ్ఛీకరణ

### తహశీల్దార్ కనకరావు

నాతవరం : రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ పారదర్శకంగా నిర్వహిస్తామని తహసీల్దార్ కనకరావు అన్నారు. ఈ మేరకు ఆయన మండల విలేకరులతో మాట్లాడుతూ మండలంలో రికార్డుల స్వచ్ఛీకరణకు తొలి విడతలో డొంకాడ అగ్రహారం, వైబి.అగ్రహారం, గుమ్మిడుగొండ, రాజుపేట అగ్రహారం రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేశామన్నారు. భూముల సర్వేకు ముగ్గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను కలెక్టర్ పంపిచారన్నారు. మరొక సర్వేయర్ త్వరలో వస్తారన్నారు.

సర్వే మూడు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. సర్వే చేసే గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసే అవకాశం ఉందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవన్నారు.

# క్షయవ్యాధి లక్షణాల గుర్తింపుపై శిక్షణ

తాళ్లరేవు : క్షయవ్యాధి బాధితులను గుర్తించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని క్షేత్రస్థాయిలో వ్యాధి లక్షణాలు ఉన్నవారికి సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం వైద్యుడు ఎల్. గోపాలరావు సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తాళ్లరేవు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయవ్యాధి లక్షణాల గుర్తింపుపై ఏఎన్ఎం, అశాకార్యకర్తలు, హెల్త్ సూపర్‌వైజర్‌లకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలపాటు దగ్గు, జ్వరం, రక్తపుచారలు, బరువుతగ్గే లక్షణాలు కనిపిస్తే అలాంటివారికి చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ ఎ. శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పి. చంటిరాజు, హెల్త్ సూపర్‌వేజర్‌లు కె. రమేష్, ఎం. కృపావతి, డి. విజయలక్ష్మీ, రాజరాజేశ్వరి, ప్రమీలా, కె. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలిలో మెయిన్ రోడ్19 వార్డులో 14 లక్షలతో పలు అభివృద్ధి పనులకు భీమిలి ఇన్‌ఛార్జి సి.హెచ్. విజయబాబు, టిడిపి భీమిలి టౌన్ అధ్యక్షులు గంటా నూకరాజు, జోనల్ కార్యాలయం ఎఇ స్నేహ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భీమిలి ఇన్‌ఛార్జ్ మాట్లాడుతూ పేదవర్గాల అభ్యున్నతికి కోసం టిడిపి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తుందని అన్నారు. అనంతరం బోయవీధిలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను అవిష్కరించారు. కార్యదర్శి జి సన్యాసి నాయుడు, సీనియర్ నాయకులు కెఎస్ఆర్ కృష్ణారావు, సూర్యనారాయణ, చురకల రమణ, ఎ. అప్పలనాయుడు, నూకాలమ్మ ట్రస్టు చైర్మన్ కాసరపు నాగరాజు, పి యోగి, డక్కన్ శ్రీను, ఎం. సంజీవ్, కె. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంచ ఐలయ్య రచన-భావ ప్రకటనా స్వేచ్ఛ సదస్సుకు విస్తృత ప్రచారం

కాకినాడ : ఈనెల 29న కాకినాడ అంబేద్కర్ భవన్‌లో జరిగే 'కంచ ఐలయ్య రచన-భావ ప్రకటనా స్వేచ్ఛ' సదస్సు జయప్రదం చేయడం కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం సదస్సు నిర్వహణ కమిటీ సమావేశం గుడాల కృష్ణ అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో జరిగింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 29 సాయంత్రం 5గంటలకు స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరిగే సదస్సుకు ముఖ్యఅతిథిగా కంచె ఐలయ్య, ప్రధాన వక్తగా కవిరే కృష్ణ విచేస్తున్న సదస్సుకు జిల్లాలోఉన్న అంబేద్కర్ అభిమానులు, అభ్యుదయ, ప్రజాస్వామ్య వాదులంతా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు గింజాల శ్రీనివాస రావు, టిఎన్‌టియుసీనేత గదుల సాయిబాబా, ఐఎన్‌టియుసీ నేత సబ్బతి ఫణీశ్వరరావు, ఫోరం నాయకులు అయితాబత్తుల రాజేశ్వరరావు, టి.నూకరాజు, బయ్యారాజేంద్ర, బచ్చులకామేశ్వం రావు, కెవిపిఎస్ నాయకులు డేవిడ్‌రాజు, జి.సత్యానందం, కృష్ణమూర్తి, బిసి సంఘ నాయకులు చొల్లంగి వేణుగోపాల్, రాయుడు నాగేశ్వరరావు, పంపన రామకృష్ణ, తలసాని శ్రీనివాసరరావు, మాకినీడి సత్యభాస్కర గణేష్, తూతిక విశ్వనాధం తదితర వామపక్ష సంఘాలనాయకులు పాల్గొన్నారు.

# శిథిల గృహాల్లో నివాసం.. ప్రాణాలకే ప్రమాదం..

### - ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : శిథిల గృహాల్లో నివాసం ప్రాణాలకే ప్రమాదమని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజలను హెచ్చరించారు. 22వ వార్డులో కొత్త అగ్రహారం తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కొత్త గృహాలు నిర్మించుకోవడానికి పేద ప్రజలకు ప్రభుత్వం చేయూత అందిస్తోందన్నారు. గృహ పథకం గురించి పూర్తిగా వారికి వివరించారు. దశాబ్ధాల క్రిందట నిర్మించిన ప్రభుత్వ గృహాల్లో వందలాది పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయని గృహాలు అలాగే వదిలేయడం ప్రమాదకరమన్నారు. మీ గృహాలను విశాలంగా, అన్ని సౌకర్యాలతో నిర్మించి అంద చేస్తామని దీనికి అందరూ సహకరించాలని కోరారు. గృహాలు ఇప్పిస్తామని డబ్బులు వసూళ్ళుచేసే మోసగాళ్ల బారిన పడొద్దని హెచ్చరించారు. ప్రతిపక్షం మాపై బురద జల్లడానికి ప్రయత్నించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఒళిశెట్టి తాతాజీ, గనగళ్ల రామరాజు, కాసారావు వాసు, సింహాద్రి ప్రసాద్, చింతకాయల అమ్మోరు, మున్నం బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం తొలగింపు అప్రజాస్వామికం

తాళ్లరేవు : గొల్లవల్లి శాంతి నగర్‌లోని ప్రభుత్వ స్థలంలో పేదలు నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాన్ని అధికార యంత్రాంగం తొలగించడం అ ప్రజాస్వామికం అని జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ చైర్మన్ కె. లక్ష్మణ స్వామి అన్నారు. విగ్రహం తొలగించే సమయంలో విగ్రహం నెలకొల్పిన ప్రజలకు తెలియజేయకుండా ఏకపక్షంగా తొలగించడం నేరమని విగ్రహం తొలగింపులో నిబంధనలు పాటించకుండా అమానుషంగా ప్రవర్తించిన అధికారులు, పోలీసులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృాథతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదుచేయనున్నట్లు ఆయన తెలిపారు.

# 27న సరాగుల మహారథి కర్ణ వర్ధంతి

యానాం : ప్రముఖ అంబేద్కరీలు అభ్యుదయ వాధి, ఆదర్శాల ప్రబోది, న్యాయవాది, విశ్రాంతి ప్రిన్సిపాల్ కీర్తిశేషులు డాక్టర్ సరాగుల మహారథి కర్ణ ద్వితీయ వర్ధంతిని జరపనున్నామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. సూర్యప్రకాష్‌రావు తెలిపారు. సర్కిల్ డి యానాంలో అంబేద్కర్ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్ధంతి కార్యక్రమానికి ఆయన అభిమానులు, అభ్యుదయవాదులు, అంబేద్కరీలు పాల్గొని నివాళులర్పించవలసిందిగా కోరారు.

# భీమిలిలో చోరీ

భీమునిపట్నం : భీమిలి రెల్లివీధిలో పారిశుద్ధ్య కార్మికురాలు జలగడుగల ఎల్లమ్మ ఇంటిలో గురువారం తెల్లవారుజామున చోరి జరిగింది. ఆమె రాత్రి ఇంటికి గొళ్లెంపెట్టి బయటికి వెళ్ళింది ఎవరూ లేని సమయంలో ఈ చోరి జరిగిందని ఇంటి తలుపులు తీసిఉండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్రైం ఎస్ఐ కాంతారావు, సిబ్బంది చోరీ జరిగిన ప్రదేశం పరిశీలించారు. ఇంటో ఉన్న తులం బంగారు వస్తువులు పోయాయని సామాన్లు అన్ని చిందరవందర చేశారని బాధితురాలు పోలీసులకు తెలియజేసింది. కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనారోగ్యంతో ఉన్న విలేఖర్లకు

### ఎపిడబ్ల్యూజెఎఫ్ తరుపున ఆర్థిక సహాయం

పెద్దాపురం : దీర్ఘకాలం అనేక దినపత్రికలలో విలేఖర్లుగా పనిచేసి అనారోగ్యంతో బాధపడు తున్న జర్నలిస్టులకు ఎపిడబ్ల్యూజెఎఫ్ పెద్దాపురం నియోజకవర్గం ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు, కార్యదర్శి నవీన్, జిల్లా అధ్యక్షులు రెడ్నం సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి మున్ని, డివిజన్ ప్రెసిడెంట్ ఎండి అధికారి పెద్దాపురం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఎం సూర్యనారాయణలు పాల్గొని అనారోగ్యంతో ఉన్న సీనియర్ జర్నలిస్ట్ సతీష్‌కి రూ. 8 వేలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షలు రమేష్, సహాయ కార్యదర్శి జి రవిబాబు సెక్రటరీ కె. రాజు, ట్రజరర్ సత్తిరాజు, సభ్యులు శ్రీధర్, ఆనంద్, నూకరాజు, సుబ్బారావు, సిందు, ప్రభుదాసు, సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్‌మాల్స్‌గా మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

తాళ్లరేవు : ప్రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న చౌక దుకాణాలను విలేజ్‌మాల్స్‌గా మార్చి రిలయన్స్ కంపెనీకి లాభాలు చేకూర్చే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధయక్షుడు టేకుమూడి ఈశ్వరరావు డిమాండ్‌చేశారు.

ఈ ఏడాది చౌకధరల దుకాణాలను విలేజ్‌మాల్స్‌లో ప్రతి వస్తువుపై ధరలు విపరీతంగా పెరిగి పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. చౌక దుకాణాలను ప్రభుత్వం తొలగిస్తే పెద్దఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యమక్రమంలో దుప్పి అదృష్టదీపికుడు, ఎం. తణుకురాజు, మందపల్లి రమేష్, ఎస్. వెంకటలక్ష్మీ, ఆదిలక్ష్మీ, సత్యవతి, సీతమహాలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటి కేసుపై శిక్ష

రావులపాలెం : రావులపాలెం మండలం, పెంకులపాటి గరువుకు చెందిన నామాల సత్యనారాయణ, నామాల గోవిందు, నామాల నాగేశ్వరరావులకు జిల్లా ఎస్‌సి ఎస్‌టి కోర్టు జడ్జి గురువారం శిక్ష విధించారు. ఎస్పై సిహెచ్ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం 2013లో రాజమండ్రికి చెందిన నండూరి రాజేష్ ఎస్‌సిఎస్‌టి కేసు పెట్టినట్లు అప్పటి డిఎస్‌పి వీరారెడ్డి విచారణ జరిపి కేసు నమోదు చేసారని, అయితే గురువారం జిల్లా ఎస్‌సి ఎస్‌టి జడ్జి కోర్టు శ్రీమతి యామిని ముగ్గురికి ఫైన్ విధించారని కట్టని పక్షంలో 15 రోజులు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.

# మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



భీమునిపట్నం : మండల కార్యాలయంలో మండలాధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి ఆధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపిడిఇ కె. హరిప్రసాదరావు మాట్లాడుతూ భీమిలి మండలంలో 3929 మరుగుదొడ్లను వేగవంతంగా నిర్మించకుంటే సంబంధిత దత్తత అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. వీటి నిర్మాణంలో అలసత్యం వహించిన కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇస్తామన్నారు. పల్లె నిద్రకు గైర్హాజరయ్యే అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. మండలాధ్యక్షురాలు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోను వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొవాలన్నారు. బహిరంగ మలవిసర్జన వలన పరిసరాలు కలుషితం కావడంతో అంటువ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారిణి మంజులవాణి, జడ్పీటిసీ సరగడ అప్పారావు, విస్తరణాధికారి కుమార్, డిఇ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

యానాం : మెట్టకూరు జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి అన్‌లైన్ ద్వారా ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఎం. అనురాధా, ఒక ప్రకటనలో తెలిపారు. 2018 ఫిబ్రవరి 10న ప్రవేశ పరీక్షయానాం సెంట్రల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. 2017-18 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపుపొందిన పాఠశాలలో ఐదవ తరగతిచదివి ఉండాలన్నారు. దరఖాస్తులను అన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేయవచ్చన్నారు.

అలాగే పోస్టలద్వారా కూడా చేయవచ్చన్నారు. దీనికి సంబంధిచి సమాచాంరం అంతా యానాం విద్యాశాఖకు, ప్రభుత్వ పాఠశాలకు తెలియజేశామన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో ఏవీఎన్ విద్యార్థి ప్రతిభ



విశాఖపట్నం : మిసెస్ ఏవీఎన్ కళాశాలలో రెండో సంవత్సరం బీకాం చదువుతున్న జి. సతీష్‌కుమార్ రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఈ నెల 22వ తేదీన రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాడు. ఈ పోటీల్లో గెలుపొంది ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా సతీష్‌ను కళాశాల ప్రినిపల్ డాక్టర్ ఇ. అన్నపూర్ణ, వ్యాయామ అధ్యాపకులు బీజేవీ కొండలరావు, క్రీడల కమిటీ సభ్యుఉ సిహెచ్ మధుసూదన్, సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.


# సత్యదేవున్ని దర్శించిన దేవాదాయశాఖ కమీషనర్ అనూరాధ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివార్ని దేవాదాయశాఖ కమీషనర్ అనూరాధ శ్రీ స్వామివార్ని దర్శించారు. ఆమెకు ఆలయ మర్యాదలతో ఈవో ఈరంకి .జగన్నాధరావు, చైర్మెన్ ఐవి రోహిత్‌లు స్వాగతము పలికారు. దర్శనానంతరం వేదపండితులు మహదాశీర్వచనం అందించారు.

అనంతరం దేవాదాయశాఖ కమీషనర్ అనూరాధ క్షేత్రస్తాయిలో రత్నగిరి పై గల పలు అభివృధి పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆగమ పాఠశాలను నిర్మాణాన్ని ఫేజ్ 1 కు కుదించి 2.8 కోట్ల మాత్రమే వ్యయం చేయాలని, సత్యగిరి పై నిర్మించతలచిన 135 గదుల సత్రం కు ప్రస్తుతం నిషేధం వున్నందున ముఖ్యమంత్రితో మాట్లాడి అనుమతులు తీసుకుంటామని, హరిహర సదన్ సత్రం ఎదురుగా గల ఖాళీ ప్రదేశం రుసుం తగ్గించి పెళ్ళిళ్ళకు అనుమతిస్తామని, అన్నదానం భవనాన్ని రెండు ఫోర్లుతో పాత టిటిడి సత్రం ఖాళీ ప్రదేశంలో నిర్మించడానికి మరియు యాగశాల నిర్మాణానికి దాతలు మరియూ దేవస్థానం సహకారంతో త్వరితగతిన పూరిచేస్తామని తెలిపారు ఆమె వెంట ఆలయ ఈవో ఈరంకి జగన్నాధం, చైర్మన్ ఐవి రోహిత్, ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్య శ్రీనివాస్, దర్మకర్తల మండలి సభ్యులు మరియుదేవస్థానం వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు .

# అల్ సమీ కబేళాను మూసివేయాలి

కాకినాడ : ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న అల్ సమీ కబేళాను మూసివేయాలని గొల్లప్రోలు మండలం, కొడవలి గ్రామ ప్రజలు ఉద్యమ బాట పట్టారు. గొల్లప్రోలు మండలం, వజ్రకూటం దగ్గిర రామన్నపాలెం పరిధిలో అల్ సమీ అగ్రో ప్రొడక్ట్స కంపెనీ తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని తక్షణమే ఈ సంస్థను మూసివేయాలని దళిత, బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొడవలి, వజ్రకూటం తదితర ప్రాంతాలను నుంచి వచ్చిన వేలాది మంది ప్రజలు కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు భానుగుడి నుంచి మెయిన్ రోడ్ మసీద్ సెంటర్ మీదుగా పాదయాత్రగా కలెక్టరేట్ కి వచ్చి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజలు ప్రాణాలకు ముప్పుగా వున్నా కబేళాను మూసివేయాలని ధూమ్ ధామ్ నిర్వహించారు. కార్యక్రమానికి సారథ్యం వహించిన మండల పరిషద్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ అల్ సమీ కబేళా ప్రభావం సుమారు పది గ్రామాల ప్రజల పై ఉందన్నారు. కబేళా వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసన వలన ప్రజలు మనుగడ సాగించ లేకపోతున్నారని అన్నారు. కంపెనీ నిర్వహణ లోపలవలన పర్యావరణం కలుషతం అవుతుందని ముఖ్యంగా భూగర్భ జలాలు కలుషతమై త్రాగడానికి సురక్షితమైన నీరు అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కబేళా వలన సాగు నీరు కలుషతమై రైతులు పంథా విరామం త్వరలో ప్రకటించనున్నారని అన్నారు. కబేళా నుంచి వచ్చే విష పదార్థాల వలన మనుషులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. పెంపుడు జంతువులు అనేక వ్యాధుల బారిన పది చనిపోయాయని అన్నారు. ఇప్పటికే స్థానికులతో కొంత మంది సమస్య తీవ్రత దృష్ట్యా గ్రామాంతరం వెళ్లిపోయారని అన్నారు. సమస్య తీవ్రతరం కాకముందే జిల్లా కలెక్టర్ మెజిస్టేరియాల్ విచారణ చేసి నిజ నిర్ధారణ చేసి కబేళాను మూసి వెయ్యాలని గ్రామస్థులు కోరారు.

కబేళా వలన అనారోగ్యానికి గురైన కుటుంబాలకు నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగేశ్వరావుకి అందచేశారు. నిరసనలో సిపియం (ఎంఎల్) నాయకులు చవల వెంకటరావు, నయనాలసెట్టి మూర్తి, కొసిరెడ్డి గణేష్, చోడిశెట్టి సునీల్, కందా నాగేశ్వరావు, చవల వెంకటరావు, గంపల రాంబాబు, మాచర్ల శ్రీను, మొరుకుర్తి శ్రీను, సర్పంచ్ సోమరాజు, పిల్ల చంద్రం, పిల్ల మరియమ్మ, అఖిల భారత యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కుండల సాయి, తదితరులు పాల్గొన్నారు.


## మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఇ-టెండర్ల ఆహ్వాన ప్రకటన
(పత్రికా ప్రచురణార్థం)

గారిసన్ ఇంజనీర్(నేవల్ బేస్), నౌసేనాభాగ్, విశాఖపట్నం-530 005 వారు భారత రాష్ట్రపతి తరపున సింగిల్ స్టేజ్ రెండు కవర్ బిడ్ విధానంలో ఆన్‌లైన్ రేట్ బిడ్ కోరుచున్నారు.

| | | | |
|---|---|---|---|
| 1. | పనిపేరు | : | ఎజిఇ బి/ఆర్-3(ఎన్‌బి) విశాఖపట్నం పరిధిలో నేవల్ డాక్‌యార్డు ప్రాంతము వద్ద ఆర్టిఫిషర్లకై టర్మ్ కాంట్రాక్టు |
| 2. | అంచనా ధర | : | రూ. 15.00 లక్షలు |
| 3. | పూర్తిచేయు కాలం | : | 12(పన్నెండు) నెలలు |
| 4. | టెండరు ఐడి | : | 2017_ఎంఇఎస్_152279_1 |

మరిన్ని వివరాలకై వెబ్‌సైట్: eprocuremes.gov.in/eprocure.gov.in చూడగలరు.

గమనిక:- 1. వార్తా పత్రికలలో ప్రచురించబడిన ప్రకారం బిడ్లు కోరుతూ ప్రకటన టెండరు/బిడ్ డాక్యుమెంట్ ప్రకటనలో నమూనా భాగం కాదు.

2. టెండరు (ఐటమ్స్ రేట్) రకం వర్తిస్తుంది మరియు బిడ్ సిస్టమ్ స్వీకరించు అధికారిచే నిర్ణయించిన ప్రకారం ప్రత్యేకంగా తెలియజేయబడును.

సం/- (పి విజయ లక్ష్మి)
ఎఇ(క్యూఎస్ & సి)
గారిసన్ ఇంజనీర్ తరపున

davp 8468/TUE/E8 Dt.24 Oct 2017

# చిత్రభాను

## మాస్ మన ప్రాణం బాసూ..



కొత్త తరహా చిత్రాలను చేయాలనే తపన కనిపించే యువ హీరోల్లో మెగా పవర్ స్టార్ రాంచరణ్ ఒకరంటే ఎలాంటి సందేహపడ అక్కర్లేదు. ఎందుకంటే మగధీర, ధ్రువ చిత్రాలు ఆయన టెస్ట్‌కు అద్దం పట్టాయి. చెర్రీ ఎంపిక తగినట్టుగానే ఆ చిత్రాలు భారీ హిట్స్‌గా మారాయి. అయితే హీరో ఇమేజ్ దూరంగా ఉండే విధంగా తన చిత్రాలను ఎంపిక చేసుకొంటున్నాడు. ఈ విషయంలో ఇటీవల రాంచరణ్‌ను మెగాస్టార్ చిరంజీవి కాస్త మందలించాడట. అసలేం జరిగిందంటే.. మెగాస్టార్ చిరంజీవి అటు మాస్, ఇటు క్లాస్ హీరోగా ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొన్నారు. అందుకే ఆయనను మెగాస్టార్ చేశారు. ఆయన వారసత్వం పుచ్చుకొని వచ్చిన రాంచరణ్ తొలుత మాస్ హీరోగా కనిపించేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. అయితే ఇటీవల కాలంలో మాస్ ట్యాగ్ నుంచి బయటపడి కుటుంబ తరహా చిత్రాలను చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు కనిపిస్తున్నది. అందుకు గోవిందుడు అందరివాడేలే ఓ ఉదాహరణ. ఆ తర్వాత సుకుమార్ దర్శకత్వంలో రంగస్థలం అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఇలా మాస్ ఇమేజ్‌ను వదిలేయడం మెగాస్టార్‌కు నచ్చలేదంట. ప్రయోగాత్మక చిత్రాల్లో నటించినా కమర్షియల్ పంథాను వదులకోకూడదు అనే మాటను చెప్పినట్టు సమాచారం. అటు మాస్.. ఇటు క్లాస్ చిత్రాల్లో నటిస్తే అన్ని వర్గాల ప్రేక్షకులకు దగ్గరవుతామనే చిదంబర రహస్యాన్ని జూనియర్ చెవిలో వేశారట. దర్శకత్వంలో సినిమా చేయాలని గట్టిగానే సూచించారంట. తండ్రి సూచన, సలహాలను తుచ పాటించే రాంచరణ్ బోయపాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. రంగస్థలం తర్వాత బోయపాటి సినిమా కనూర్మే అంటున్నాయి ఫిలింనగర్ సర్కిల్స్.

# సుందరీకరణతో మరింత అభివృద్ధి

## మంత్రులు ఆనందబాబు, రంగారావు



పార్వతీపురం: పట్టణ సుందరీకరణ చేసి పార్వతీపురాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడం అభినందనీయమని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, భూగర్భ, గనుల శాఖ మంత్రి ఆర్‌విఎస్‌కెరంగారావు అన్నారు. గురువారం స్థానిక బైపాస్‌రోడ్డులోని పురపాలక సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన బ్యూటిఫికేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్-రోడ్డులోని 1.50కిలోమీటర్ల మేరకు రోడ్డుకు ఇరువైపులా 13వ ఆర్థిక సంఘం నిధులు రూ.16.69లక్షలతో పట్టణ సుందరీకరణలో భాగంగా పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్నకాలంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కల ఆవశ్యకత ఎంతో ఉందని, దీన్ని దృష్టిలోపెట్టుకొని పట్టణ ప్రధాన రహదారిలో కూడా రూ.1.39కోట్లతో పనులు ప్రారంభించడం సంతోషకరమన్నారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గ సభ్యులతోపాటు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్, ఎమ్మెల్సీలు ద్వారపురెడ్డి జగదీష్, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఎమ్మెల్యే ఆర్‌పిభంజ్‌దేవ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, వైస్‌ఛైర్మన్ బి.జయప్రకాష్‌నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు కోలా వెంకటరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ముక్కల జయన్న, ఎంఆర్‌పిఎస్ నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, డిఇ ఎంఆర్‌ఎస్‌అప్పారావు, ఎఇలు శ్రీనివాసరావు, నర్సింహమూర్తి, ఆనందరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ప్రసాద్, కౌన్సిల్ సభ్యులు బార్నాల సీతారాం, సిహెచ్.వెంకటరమణ, ఎం.సత్యనారాయణ, రెడ్డి రవికుమార్, కె.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

### దాయి దాయి దామా... నీతో పనిఉందమ్మా...

# దామా లొంగిపోలేదు...అంతా పుకారే

**- ఆర్బర్ ఎసిపి రంగరాజు**



గాజువాక: పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో పెను సంచలనం రేగిన రౌడీషీటర్ కొప్పెర్ల సత్యన్నారాయణరాజు ఎలియాస్ గేదెలరాజు హ్య కేసులో కీలకంగా మారిన వైసీపీ నేత దామా సుబ్బారావు గురువారం ఆర్బర్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు అన్న ఓ పత్రికా కథనం పూర్తిగా పుకారేనని ఆర్బర్ డివిజన్ ఎసిపి రంగరాజు పేర్కొన్నారు. గ రౌడీ షీటర్ గేదెల రాజు హత్య జరిగినంతరం దామాను పోలీసులు అదుపులోనికి తీసుకొని హత్యకేసుకు సంబందించి స్టేషన్‌లో ఇంటరాగేట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం కొన్ని షరతులతో ఆయనను విడిచి పెట్టడం, అనంతరం ఆయన కనబడకుండా తప్పించుకుపోవడంతో పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. దామా తప్పించుకు తిరుగుతుండడంతో హత్యకు సంబందించిన కొంత సమాచారం దామా వద్దనున్నదని పోలీసులు భావించడంతో దామాను తక్షణమే పోలీస్‌స్టేషన్‌కు రావాలని హుకుం జారీ చేసినట్లు సమాచారం. దామా ఇంటికి ఐపిసి సెక్షన్ 174ప్రకారం నోటీసుకూడా అంటించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా గేదెల రాజు కు సమకూర్చిన రూ. 70లక్షలు ఎ-1 నిందుతుడు డిఎస్పీ రవిబాబు ఒత్తిడితో దామాయే సమకూర్చినట్లు అనుమానాలు వ్యక్తంమవుతున్న నేపద్యంలో దామాను విచారించాలని పోలీసులు బావిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఇంతవరకు ఆయన ఆచూకీ తెలియకపోవడం, అనంతరం ఒక లాయర్‌ను వెంటపెట్టుకొని ఆర్బర్ పోలీసుల ఎదుట లొంగిపోయాడని ఒక పత్రికలో కథనం రావడంతో మీడియా న్యూపోర్టు పోలీస్‌స్టేషన్ వద్ద ఎదురుచూడగా రాత్రివరకు ఎటువంటి సంఘటన చోటుచేసుకోకపోవడం ఇదంగా కల్పితమని పుకార్లు షీకార్లు చేసాయి. దీనిపైఆర్బర్ ఎసిపిని విరణ కోరగా దామా ఇంకా పట్టుబడలేదని తేల్చారు.

## విహార యాత్రలో విషాదం...



విజయనగరం : విజయనగరం జిల్లా... రాయగడ మజ్జిగౌరమ్మ విహారాయాత్రలో విషాదం. అమ్మవారి దేవాలయం వద్ద నాగావళి నదిపై ఉన్న తీగవంతెన దగ్గర సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరమ్మాయిలు నదిలోకి జారిపడి ఇద్దరు యువతులు మృతి. మృతులు విశాఖకు చెందిన జ్యోతి, దేవిలుగా గుర్తింపు. విహారయాత్ర కోసం మజ్జిగౌరమ్మను దర్శించుకునేందుకు వచ్చిన తొమ్మిదిమంది బృందం. మృతులు జ్యోతి, దేవిలు వైభవ్ జెవెలెర్స్ లో పనిచేస్తున్నట్లు సమాచారం

## తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం

తిరుపతి: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉందని టీటీడీ అధికారులు తెలిపారు. శ్రీవారి దర్శనార్థం 13 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారని తెలిపారు. శ్రీవారి సర్వదర్శనానికి 4 గంటల సమయం పడుతుందని వివరించారు. సాయంత్రం 6 వరకు 45,099 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఇవాళ శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.34 కోట్లు అని చెప్పారు.



పెదవాల్తేరు రైతు బజార్‌లో రైతులకు ఇచ్చిన గుర్తింపు కార్డులు దుర్వినియోగం అవుతున్న విషయాన్ని తెలుసుకున్న రైతు బజారు అధికారులు వాటిని పరిశీలించడం మొదలు పెట్టి అసలైన రైతులకు సబ్సిడీ ఫలితాలు అందుతున్నాయో లేదో తెలుసుకుంటున్నారు. వై. నానాజీ, సిహెచ్ నాయుడు, ఈఓ ఎన్‌ఎం రాజు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## వర్సిటీ ఉద్యోగులకు ఇన్సులిన్ మొక్కల పంపిణీ



ఉద్యోగులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఆచార్య వి.ఉమామహేశ్వరరావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులకు గురువారం సాయంత్రం ఇన్సులిన్ మొక్కలు పంపిణీ చేశారు. గురువారం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు ఇన్సులిన్ మొక్కలను ఉద్యోగులకు పంపిణీ చేశారు. జువాలజీ విభాగ ఆచార్యలు కె.శ్రీరాములు స్వయంగా ఈ ఇన్సులిన్ మొక్కలను పెంచి, ఉద్యోగులకు అందించారు. ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని సంరక్షించు కోవాలని సూచించారు. భవిష్యత్తులో మరికొన్ని మొక్కలను పెంచి ఉద్యోగులకు అందిస్తామన్నారు.

## నకిలీ స్టాంప్ పేపర్ల నేరగాడు కరీం తెల్గీ మృతి



న్యూఢిల్లీ : నకిలీ స్టాంప్ పేపర్ల కుంభకోణం నిందితుడు అబ్దుల్ కరీం తెల్గీ మృతి చెందాడు. ఆరోగ్యం విషమించడంతో కొన్ని రోజులుగా బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెల్గీ గురువారం (అక్టోబర్ 26) మధ్యాహ్నం మరణించాడని వైద్యులు తెలిపారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర వ్యాధులతో అతడు బాధపడుతున్నాడు. మెదడు నుంచి వెన్నెముకకు దారితీసే కండరాలు, రక్తనాళాలు బలహీనపడటంతో అతడు అచేతన స్థితిలోకి వెళ్లిపోయాడు. పరిస్థితి పూర్తిగా విషమించడంతో 2 రోజులుగా అతణ్ని వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. స్టాంప్ పేపర్ల కుంభకోణంలో తెల్గీ ప్రధాన సూత్రధారి. ఈ కేసులో అతణ్ని 2001 నవంబర్‌లో అజ్మీర్‌లో అరెస్టు చేశారు. అతడిపై నేరం రుజువు కావడంతో.. కోర్టు 30 ఏళ్ల కారాగార శిక్ష విధించింది. నాటి నుంచి తెల్గీని బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైల్లో ఉంచారు. తెల్గీపై కోర్టు రూ. 202 కోట్ల జరిమానా విధించింది.

## కమల్ రాజకీయ ప్రవేశాన్ని గమనిస్తున్నా: గౌతమి



చెన్నై : రాజకీయాల్లోకి వస్తున్నట్లు విలక్షణ నటుడు కమల్‌హాసన్ చేసిన ప్రకటనపై సినీనటి గౌతమి స్పందించారు. ఆయన రాజకీయ ప్రవేశాన్ని ప్రజల్లో ఒకరిగా తానూ గమనిస్తున్నానని వ్యాఖ్యానించారు. ఓ కార్యక్రమం నిమిత్తం విశాఖ వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ...

వ్యక్తిగత సామర్థ్యం ఉంటేనే రాజకీయాల్లో రాణించగలరని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ప్రవేశించి రాణించిన వారు, విఫలమైన వారూ ఉన్నారని పేర్కొన్నారు.

రాజకీయాల్లో అనుసరించే సిద్ధాంతాలు, ప్రణాళికలపైనే ఫలితాలు ఆధారపడి ఉంటాయని అన్నారు.

## నేడు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్న కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు

విజయనగరం : పట్టణంలోని బాలాజీ జంక్షన్ నుండి మయూరి జంక్షన్ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు.

వంద అడుగుల మేర విస్తరించనున్న ఈ రోడ్డును ఆరు వరుసల రహదారిగా విస్తరించనున్నారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.7.00 కోట్ల వ్యయంతో యీ రోడ్డు విస్తరణ పనులను చేపట్టనున్నారు. ఉదయం 11.30 గంటలకు నిర్వహించే యీ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సిహెచ్. అయ్యన్నపాత్రుడు, ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు కూడా పాల్గొంటారు.

## కాన్పూర్‌లో టీమిండియాని ఓడిస్తాం : కివీస్



న్యూఢిల్లీ : పుణె వన్డేలో చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని.. కాన్పూర్ వన్డేలో భారత్‌ని ఓడించి సిరీస్ చేజిక్కించుకుంటామని న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ధీమా వ్యక్తం చేశాడు. గత ఆదివారం వాంఖడేలో జరిగిన తొలి వన్డేలో గెలిచిన న్యూజిలాండ్.. బుధవారం ముగిసిన రెండో వన్డేలో 6 వికెట్ల తేడాతో భారత్ చేతిలో ఓడిపోయిన విషయం తెలిసిందే. దీంతో మూడు వన్డేల ఈ సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. విజేత నిర్ణయాత్మక మూడో వన్డే కాన్పూర్ వేదికగా ఆదివారం జరగనుంది.

మా టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పుణె వన్డేలో విఫలమయ్యారు. మ్యాచ్ ఆరంభంలోనే పేసర్లు భువనేశ్వర్, జస్‌ప్రీత్ బుమ్రా చక్కగా లెంగ్త్‌కి కట్టుబడి బౌలింగ్ చేశారు. దీంతో మా టాప్ ఆర్డర్ తడబడింది. ఈ తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుంటాం. భారత్ లాంటి కఠినమైన ప్రత్యర్థిని ఓడించాలంటే మెరుగైన ప్రదర్శన చేయాలని మాకు తెలుసు.

కానీ.. పుణె పిచ్ నుంచి మాకు సహకారం లభించలేదు. వాంఖడే విజయం తర్వాత.. పుణె వన్డేలో మాపై భారీగా అంచనాలు పెరిగిపోయాయి. కానీ.. మేము వాటిని అందుకోలేకపోయాం. అయితే కాన్పూర్ వన్డేలో మాత్రం పుంజుకుని విజయం సాధిస్తాం అని కేన్ విలియమ్సన్ ధీమా వ్యక్తం చేశాడు.

## ఫోర్బ్స్ జాబితాలో
# మెస్సిని దాటేసిన కోహ్లీ



దిల్లీ: భారత పరుగుల యంత్రం, ఛేజ్ మాస్టర్ విరాట్ కోహ్లీ బ్రాండ్ విలువ రోజురోజుకీ పెరిగిపోతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాట్స్‌మెన్లలో కోహ్లీ అగ్రస్థానంలో దూసుకెళ్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచంలోనే అత్యంత విలువైన అథ్లెట్ల టాప్-10 జాబితాను ఫోర్బ్స్ తాజాగా ప్రకటించింది. ఇందులో కోహ్లీ 14.5మిలియన్ డాలర్లతో 7వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సి ఈ జాబితాలో 9వ స్థానం దక్కించుకున్నాడు. మెస్సినే కాదు మరికొందరు స్టార్ ఫుట్‌బాల్ ఆటగాళ్లను సైతం కోహ్లీ అధిగమించడం విశేషం.

ప్రచారాల ద్వారా వచ్చే ఆదాయాన్ని మాత్రమే ఫోర్బ్స్ పరిగణలోనికి తీసుకుని ఈ జాబితాను విడుదల చేసింది. ఆటకు సంబంధించిన జీతాలు, బోనస్, పెట్టుబడుల ద్వారా వచ్చే డబ్బును ఈ ఆదాయంలో కలపలేదు.

క్రికెటర్లలో టాప్-10లో చోటు దక్కించుకున్న ఏకైక ఆటగాడు మన కోహ్లీనే కావడం విశేషం. మెస్సి, గోల్ఫ్ సూపర్ స్టార్ రోరీ కంటే కూడా కోహ్లీకే బ్రాండ్ విలువ ఎక్కువగా ఉంది. టెన్నిస్ దిగ్గజం, స్విస్ ఆటగాడు రోజర్ ఫెదరర్ జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు.

**ఫోర్బ్స్ ప్రకటించిన టాప్-10 అథ్లెట్ల జాబితా**

1. రోజర్ ఫెదరర్ (37.2 మిలియన్ డాలర్లు)
2. లిబ్రాన్ జేమ్స్ (33.4)
3. ఉసేన్ బోల్ట్ (27)
4. క్రిస్టీనొ రొనాల్డో (21.5)
5. ఫిల్ మెక్లిసన్ (19.6)
6. టైగర్ వుడ్స్ (16.6)
7. విరాట్ కోహ్లీ (14.5)
8. రోరీ మెక్లోరి (13.6)
9. మెస్సి (13.5)
10. స్టీఫ్ కర్రీ (13.4)



# ప్రముఖ నిర్మాత పీవీపీకి పితృ వియోగం



విజయవాడ : ప్రముఖ పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత ప్రసాద్ వి.పొట్లూరి తండ్రి పొట్లూరి రాఘవేంద్రరావు (81) అన్నారోగ్యంతో మరణించారు.

నిన్న ఉదయం కిమ్స్ లో ఎడ్మిట్ అయిన పొట్లూరి రాఘవేంద్రరావుగారు ఈ రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. నేడు (అక్టోబర్ 27) ఉదయం 11.00 గంటలకు విజయవాడలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# మార్కెట్ల రికార్డ్ క్లోజింగ్

ముంబై : దేశీయ స్టాక్‌మార్కెట్లు లాభాలతో సరికొత్త గరిష్టాల వద్ద ముగిశాయి. ఆరంభ నష్టాలను తగ్గించుకొన్నమార్కెట్లు మిడ్ సెషన్ తరువాతి కొనుగోళ్లతో లాభాల బాటపట్టాయి. దీంతో మరోసారి కీలక సూచీలు రెండూ సరికొత్త గరిష్టాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 105 పాయింట్లు ఎగిసి 33,147వద్ద, నిఫ్టీ 48 పాయింట్లు లాభపడి 10, 343 వద్ద స్థిరంగా ముగిశాయి. ఆయిల్ అండ్‌గ్యాస్ మెటల్, ఫార్మా, రియల్టీ, ఆటో రంగాలు బలపడగా ఐటీ నష్టపోయింది. అలాగే కొన్ని పీఎస్‌యూ బ్యాంక్ కౌంటర్లలో లాభాల స్వీకరణ కారణంగా పీఎస్‌యూ బ్యాంక్‌షేర్లు నష్టపోయాయి.

బీపీసీఎల్, ఆయిల్ ఇండియా, ఎన్‌ఎండీసీ, బీహెచ్‌ఈఎల్, సిప్లా, సెయిల్, దిలీప్ బిల్డ్‌కాన్, ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా , ఐఎఫ్‌సీఐ టెక్ మహీంద్ర లాభపడగా, ఇండియాబుల్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్, ఐడియా హెచ్‌సీఎల్, పవర్ గ్రిడ్, బాష్ నష్టపోయిన వాటిల్లో ఉన్నాయి.

## ప్రజారోగ్యానికి భంగం కలిగితే
# ఉపేక్షించవద్దు

- రోడ్లపై, కాలువలలో చెత్త వేస్తే రూ.5000 జరిమాన
- పోస్టర్ ఫ్రీ నగరంగా విశాఖ .. 20వ వార్డులో విస్తృత పర్యటన
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: ప్రజారోగ్యానికి భంగం కలిగించని రీతిలో విధులు నిర్వర్తించాలని కమిషనర్ హరినరాయణన్ హితవు పలికారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 20వ వార్డులో గురువారం ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా రోడ్లపై, కాలువలలో చెత్త వేస్తే జరిమాన విధించాలని, తప్పనిసరిగా డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. షాపుల వద్ద చెత్త వేసిన ఐదు షాపులకు ఒక్కో షాపుకు వేయి చొప్పున అయిదు వేలు జరిమాన విధించారు. ప్రధాన రహదారులు, ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచినట్లే సాధారణ ప్రాంతాలపై దృష్టి సారించి స్వచ్ఛతకు దోహదపడాలని అభిలషించారు. అదేవిధంగా రోడ్లు మార్జిన్లు, కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు. మేన్ హోల్స్ క్లీన్ చేయడం లేని చోట మేన్‌హోల్స్ ఏర్పాటు చేయడం ద్వారా పరిశుభ్రతకు దోహదపడాలని కోరారు. నూతనంగా నిర్మాణంలో నున్న భవనాలు ప్లాన్ ప్రకారం అన్ని అనుమతులు ఉన్నది లేనిది పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఏసిపి సత్యనారాయణను ఆదేశించారు. గోడలకు పోస్టర్లు అతికించకుండా చూడాలని కోరారు. అంకితభావంతో సక్రమంగా సకాలంలో పారిశుధ్యం పనులు నిర్వహిచేలా చూడాలని జోనల్ కమిషనర్ వి.చక్రధరరావును ఆదేశించారు.ఎన్.ఏ.బి.యం కాలేజీ రోడ్, మైక్యూర్ ఆసుపత్రి, మైత్రి అట్లాంటిస్, డాక్టర్స్ క్వార్టర్స్, వెల్‌కం హొటల్ వీధి, హొటల్ బ్లాక్ అండ్ వైట్ భవన ప్రాంతం, సెంచరీ క్లబ్ ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం ఏ.యు విమెన్స్ హాస్టల్ రోడ్, రాజస్థాని సాంస్కృతిక మండలి రోడ్, కనకదుర్గ నర్సింగ్ హెూం రోడ్‌లను సందర్శించి మేన్ హోల్స్ ఏర్పాటు చేయాలని, నూతనంగా వేసిన రోడ్‌ను త్రవ్విన దానిని మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. తదుపరి పంచవటి టీ-టిఫిన్స్ ప్రాంతంలోని నాలుగు బడ్డీలకు జరిమాన విధించారు.

పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఇ.ఇ గణేష్ కుమార్, ఏసిపి సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పలరాజు, ఏ.ఇ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తన స్వగ్రామం బీహార్‌లోని ముంగేరు జిల్లా, గోవింద్‌పూర్ వద్ద బదువ నదిలో కుటుంబ సభ్యులతో గురువారం చాత్ పండగ సందర్భంగా పూజలు నిర్వహించారు.

# ఇండోనేషియాలో 47మంది సజీవదహనం

జకార్తా: ఇండోనేషియాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బాణసంచా కర్మాగారంలో పేలుడు సంభవించి 47 మంది సజీవ దహనమయ్యారు. స్థానిక కాలమానం ప్రకారం.. గురువారం ఉదయం 9 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

జకార్తా సమీపంలోని తంగెరాంగ్ ప్రాంతంలో గల ఓ బాణసంచా ఫ్యాక్టరీలో గురువారం ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి భవనమంతా వ్యాపించాయి. ఈ ఘటనలో 47 మంది సజీవ దహనమయ్యారు. సమాచారమందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. ఘటన సమయంలో ఫ్యాక్టరీలో 103 మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 43 మంది గాయపడగా.. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇప్పటివరకు 47 మంది మృతదేహాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. మృతదేహాలు గుర్తుపట్టడానికి వీల్లేకుండా పూర్తిగా కాలిపోయినట్లు చెప్పారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

మంటల ధాటికి భవనం చాలా వరకూ కుప్పకూలింది. పక్కనే ఉన్న కార్లు కూడా దగ్ధమయ్యాయి. ఘటన సమయంలో రెండు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు. ప్రస్తుతం మంటలను అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# ఏప్రిల్ 4 నుంచి ఐపీఎల్-2018?



దిల్లీ: ఐపీఎల్-2018 కోసం రంగం సిద్ధమవుతోంది. అయితే పదేళ్ల కాంట్రాక్టు ఈ ఏడాదితో ముగియడంతో ఏ ఆటగాడు ఏ జట్టుకు ఆడతాడో ఇంకా తెలియదు. మరోపక్క గుజరాత్ లయన్స్, రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ టోర్నీ నుంచి తప్పుకోగా.. రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొన్న రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తిరిగి ఐపీఎల్ బరిలోకి దిగుతున్నాయి.

రాజస్థాన్ రాయల్స్ జట్టు పూర్తి మార్పులతో బరిలోకి దిగుతోంది. ఈ ఫ్రాంఛైజీని రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గొయాంకా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అందుకు ఆయన సుమారు రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేయనున్నారట. 2018లో రాజస్థాన్ రాయల్స్... రాయల్స్ పేరుతో బరిలోకి దిగబోతున్నట్లు కూడా సమాచారం.

ఏప్రిల్ 4న ఐపీఎల్-2018 టోర్నీని అంగరంగ వైభవంగా ప్రారంభించి.. మే 31న ఫైనల్ నిర్వహించేలా షెడ్యూల్ సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది ఏప్రిల్ 5న ప్రారంభమైన టోర్నీ మే 21తో ముగిసిన సంగతి తెలిసిందే.

ముగ్గురు పాత ఆటగాళ్లను (ఒక భారత్ ఆటగాడు, ఇద్దరు విదేశీయులు) తమ వద్దే అట్టిపెట్టుకునేటట్లు ఐపీఎల్ పాలకమండలి ఇప్పటికే ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా పూర్తి వివరాల కోసం నవంబరు 14 వరకూ ఆగాల్సిందే.

# 'అందాల' అడిషన్స్ నిర్వహించొద్దు

మిస్ వైజాగ్ పోటీలు నిలిపివేయాలి .. శరీరాల ద్వారా గుర్తింపు తప్పు
మహిళల శక్తి సామర్థ్యాలు గుర్తించండి .. స్త్రీని కించపరిచే సమాజం బాగుపడదు
జస్టిస్ వర్మ వివరణ .. మహిళా సంఘాల ప్రతినిధుల డిమాండ్



విశాఖపట్నంః మహిళలపై హింస పెరగటానికి, ఆమెను లైంగిక కోర్కెలు తీర్చిన వ్యక్తిగా చూస్తూ మహిళలపై దాడులు చేయడం ఇటువంటి గుర్తింపు సమాజంలో సరికాదని జస్టిస్ వర్మ పేర్కొన్నారు. వివిధ మహిళా సంఘాలు స్త్రీ అర్ధనగ్న ప్రదర్శనను వ్యతిరేకిస్తూ ఈ విధమైన ప్రదర్శన సరికాదని విమర్శించాయి. గురువారం వివిధ మహిళా సంఘాలు, ప్రతినిధులు, మహిళలు జాయింట్ కలెక్టర్‌ను కలిసి అందాల పోటీలు నిర్వహించరాదని వినతిపత్రం సమర్పించాయి. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ నుండి జూపిటర్ హెూటల్‌లో మహిళల అందాల పోటీలు ప్రారంభించి, నవంబర్ 11న గ్రీన్‌పార్క్ హెూటల్‌లో ఫైనల్స్ నిర్వహిస్తారని తెలియవచ్చిందన్నారు. ఈ పోటీల్లో మిస్ వైజాగ్, బెస్ట్ ఐస్, బెస్ట్ స్కిన్, బెస్ట్ స్మైల్, బెస్ట్ హెయిర్ లాంటిపోటీలు అనేకం నిర్వహిస్తున్నారని, మహిళలను వారి అందాలను ప్రదర్శనలో చూపడం, ఇటువంటి గుర్తింపు సరికాదని నొక్కి వక్కాణించారు. వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ మహిళపై హింస పెరగటానికి, ఆమెను లైంగిక వస్తువుగా చూడడంలో సమాజం భావజాలం మారాలంటే శరీరం ద్వారా గుర్తించే గుర్తింపు పోవాలని, అందుకు ప్రభుత్వం తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. లైంగిక వస్తువుగా కాకుండా తమ తోటి వ్యక్తిగా గుర్తించే స్థాయికి సమాజాన్ని చేర్చాలంటే విద్యా విధానం, ప్రసార మాధ్యమాలు ద్వారా తగిన కృషి చేయాలన్నారు. ఈ అందాల ప్రదర్శనలో బాడీ ఐడెంటిటీ ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సరైనది కాదని కావున వెంటనే మిస్ వైజాగ్ పోటీలను నిలిపివేయాలని వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు కోరుతున్నాయి.

# తవ్వకాలలో బయటపడిన పాత ఫిరంగులు

విశాఖ సిటీః విశాఖ సిటీ పాత పోస్టాఫీస్ వద్ద ఉన్న క్వీన్ మేరీ మునిసిపల్ పాఠశాల ప్రాంగణంలో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు పనివారు తవ్వకం ప్రారంభించారు. గురువారం నాటి తవ్వకాలలో బ్రిటిష్‌కాలం నాటి పాత ఫిరంగులు బయటపడ్డాయి. దీంతో పనివాళ్లు గాభరాపడి ఆ విషయాన్ని యాజమాన్యానికి ముందుగా తెలిపారు. వారు ఈ విషయాన్ని పురావస్తు శాఖ వారికి తెలపగా సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వాటిని పరిశీలించారు.. వీటి విషయంలో ఏమాత్రం గాభరా పడవలసిన పని లేదని, ఇవి పూర్వకాలం నాటివని, ఇవి నిర్వీర్యం చెంది ఉన్నాయని తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ స్థానికులు మాత్రం వాటిని వింతగా చూడడానికి తండోపతండాలుగా వచ్చారు.

## గీతం 'వర్సిటీ బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక



సాగర్‌నగర్ః ఈ నెల 29 నుంచి నవంబర్ 3వ తేది వరకు బెంగళూరులోని క్రిస్ట్ విశ్వ విద్యాలయంలో జరగనున్న దక్షిణ మండల ఆంతర విశ్వవిద్యాలయాల పురుషుల బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనే గీతం విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. జట్టు లో కెప్టెన్‌గా కె. అఖిల్, వ్యవహరిస్తారని సభ్యులుగా జె.అజయి కృష్ణ, సి.హెచ్.సాయి భరద్వాజ్, అమల్ సంతోష్, జి.ప్రశాంత్, ఎమ్.కౌశిక్, ఎమ్.సాగర్, సి.హెచ్ సాయిరాం, అక్విబ్ రాజా వ్వవహరిస్తాని పేర్కొర్నారు. జట్టు మేనేజర్‌గా ఫిజకల్ ఎడ్యూకేషన్ విభాగం సహాయి డైరక్టర్ ఆర్.మురళీధర్ రావు వ్యవహరిస్తారని తెలిపారు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com